ప్రజాశక్తి
బుధవారం 22 నవంబర్ 2023
8 పేజీలు
ఎన్‌టిఆర్
కృష్ణా

మత్స్యకారుల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యం : కలెక్టర్

మత్స్యకారులతో కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : మత్స్యకారుకు ఆర్థిక సహాయం అందించి వారి జీవన ప్రమాణాలను పెంచాలనే లక్ష్యంతో రాయితీపై ఆక్వా హబ్‌లు, ఫిష్ వెండింగ్ యూనిట్లు, సంచార విక్రయ వాహనాలు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని అందిపుచ్చుకొని ఆర్థిక పురోగతి సాధించాలని మత్స్యకారులకు సూచించారు. ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మంగళవారం నగరంలోని కలెక్టరేట్‌లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జీవితాలను పణంగా పెట్టి రేయింబవళ్లు నదులు, సముద్రాలపై జీవనయానం సాగిస్తున్న మత్స్యకారులు, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలను పెంచేందుకు వైఎస్ఆర్ మత్స్యకార భరోసా, ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల ఏర్పాటు, డీజిల్‌పై సబ్సిడీ, ఎక్స్‌గ్రేషియా వంటి పథకాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. మర, యాంత్రిక పడవలతోపాటు సంప్రదాయ పడవలపై (మిగతా 6లో)

పోస్టర్ ఆవిష్కరణలో కృష్ణా విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య జి.జ్ఞానమణి తదితరులు

కృష్ణా తరంగ్ గోడపత్రిక ఆవిష్కరణ

30 నుండి కెయులో సాంస్కృతిక పోటీలు

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : కృష్ణా తరంగ్ - 2023 గోడ పత్రికను మంగళవారం కృష్ణా విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య జి.జ్ఞానమణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం సెనేట్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబరు 30, డిసెంబర్ 1, 2 తేదీల్లో మూడు రోజులపాటు కృష్ణా తరంగ్-2023 పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐదు విభాగాల్లో 27 అంశాలపై పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. సుమారు రెండు వేల మంది విద్యార్థుల పాల్గొనే అవకాశం ఉందన్నారు. పోటీల కోసం ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించినట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారికి భోజన, వసతి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. విజేతలుగా నిలిచే విద్యార్థులు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణ మండల (సౌత్ జోన్) పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. మీడియా సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ వీరబ్రహ్మాచారి, ఆచార్య సుందర కష్ణ, ఆచార్య మారుతి, ఆచార్య దీలిప్, సహ ఆచార్యులు కోటేశ్వరరావు, నవీన లావణ్యలత, డాక్టర్ శ్రావణి, డాక్టర్ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు

మున్సిపల్ కార్మికుల హక్కుల కోసం పోరాడిన డేవిడ్

సంస్మరణ సభలో బాబూరావు, కాశీనాథ్

వార్త 8లో

పెరిగిన రిజిస్ట్రేషన్లు

- విజయవాడ, గుణదల సబ్ రిజిస్ట్రార్ల పరిధిలో అధిక ఆదాయం
- విస్సన్నపేట, తిరువూరుల్లో తక్కువ
- లక్ష్యంలో 70 శాతం పూర్తి

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఈ ఆర్థిక సంవత్సరంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌ల శాఖ ద్వారా చెప్పుకోదగ్గ స్థాయిలోనే రెవెన్యూ పెరిగింది. అక్టోబరు మినహా మిగిలిన నెలల్లో స్థిరాస్తుల అమ్మకాలు, కొనుగోళ్లు ఎక్కువగా జరగడంతో నిర్దేశించుకున్న లక్ష్యానికి చేరువలో రెవెన్యూ వసూలు చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. గుణదల, ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, నందిగామ, పటమట, తిరువూరు, జగ్గయ్యపేట, మైలవరం, విస్సన్నపేట, విజయవాడ తాలుకా సెంటర్, నున్నలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను గుణదల పరిధిలో రూ.159.96 కోట్లు, పటమటలో రూ.318.60 కోట్లు, విజయవాడ పరిధిలో రూ. 208 కోట్లు...ఇలా తక్కిన అన్ని కార్యాలయాల్లో కలిపి మొత్తం రూ.1040.18 కోట్ల వరకు రెవెన్యూ రాబట్టాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. అయితే దీనిలో సెప్టెంబరు వరకు రూ.509.68 కోట్లు వరకు లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిలో రూ.359.14 కోట్లు వరకు ఆదాయం వచ్చింది. అంటే దాదాపు 70 శాతం వరకు రెవెన్యూ జనరేట్ అయినట్లు అధికారులు చెబుతున్నారు. వీటిల్లో గుణదల, ఇబ్రహీంపట్నం, పటమట, జగ్గయ్యపేట, మైలవరం, విజయవాడ తాలూకా సెంటర్, నున్న పరిధిలో అధిక స్థాయిలో రెవెన్యూ కలెక్షన్ చేపట్టారు. కంచికచర్ల, నందిగామ, తిరువూరు, విస్సన్నపేటలో తక్కువ సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరగడంతో ఆదాయం తక్కువ మొత్తంలో సమకూరింది. గుణదల పరిధిలో రూ.46.88 కోట్లు, పటమటలో రూ.106.63 కోట్లు, విజయవాడ తాలూకా సెంటర్ పరిధి కింద రూ.74 కోట్లు, ఇబ్రహీంపట్నంలో రూ.25.51 కోట్లు, కంచికచర్లలో 16.70 కోట్లు, జగ్గయ్యపేటలో రూ.19.67 కోట్లు, మైలవరంలో రూ.15.12 కోట్లు, నున్న పరిధిలో రూ.25. 74 కోట్లు చొప్పున ఆదాయం రాబట్టారు. నందిగామలో రూ.12 కోట్లు, తిరువూరులో రూ.8.21 కోట్లు, విస్సన్నపేటలో రూ.8.17 కోట్లు ఆదాయం వచ్చింది. జిల్లా వ్యాప్తంగా రూరల్ ఏరియాల కంటే పట్టణ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్లు ఎక్కువ సంఖ్యలో జరగడం వల్ల అధిక మొత్తంలో ఆదాయం వచ్చింది. మరో వైపు అక్టోబరులో మాత్రం చాలా వరకు తగ్గింది. కొనుగోళ్ల, అమ్మకాలు సరిగ్గా జరక్కపోవడంతో నామమాత్రంగానే రెవెన్యూ వచ్చింది. అక్టోబరులో రూ.70.01 కోట్ల వరకు ఆదాయం రాబట్టాలని నిర్ణయించారు. కానీ కేవలం రూ.90 లక్షలు మాత్రమే ఆదాయం వచ్చింది. అక్టోబరులో రెండు, మూడు వారాల్లో రిజిస్ట్రేషన్లు కొంత మేరకు జరగ్గా, తక్కిన రోజుల్లో బాగా తగ్గాయి. మొదటి వారంలో రూ.4.20 లక్షలు, రెండో వారంలో రూ.24.84లక్షలు, నాలుగో వారంలో రూ.18.08 లక్షల చొప్పున ఆదాయం రాగా, మూడో వారంలో మాత్రం రూ.43.78 లక్షలు రెవెన్యూ వచ్చింది. నందిగామ, మైలవరంలో అయితే వేలల్లోనే వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో అక్టోబరు వరకు మొత్తం రూ.360 కోట్లు రెవెన్యూ రాబట్టగా, 72150 డాక్యుమెంట్లను మంజూరు చేశారు. మరోవైపు ఎన్టీఆర్ జిల్లాలోని 14 గ్రామాల్లో వార్డు, గ్రామ సచివాయాల్లో కూడా రిజిస్ట్రేషన్లు ప్రక్రియను ఇది వరకే చేపట్టారు.

ఆశల పల్లకీలో టిడిపి

యార్లగడ్డ చేరికతో గన్నవరంలో కదలిక

ప్రజాశక్తి - గన్నవరం : వచ్చే ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో టిడిపి పరిస్థితిపై అప్పుడే చర్చలు ప్రారంభమయ్యాయి. ఆ పార్టీ తరపున గెలిచిన వల్లభనేని వంశీమోహన్ వైసిపి చెంతన చేరడంతో నియోజకవర్గంలో తమ పరిస్థితిపై టిడిపి శ్రేణులు అంచనాలు వేసుకుంటున్నాయి. వంశీ వైసిపి చెంతన చేరిన తర్వాత మాజీ ఎంఎల్‌సి బచ్చుల అర్జునుడు పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలతోపాటు గన్నవరం బాధ్యతలు తీసుకున్నారు. అయితే ఆయన అనారోగ్యంతో మరణించడం, ఆ బాధ్యతలు బందరు మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ స్వీకరించడం జరిగిపోయాయి. కానీ గన్నవరం టిడిపిలో పెద్దగా మార్పు కనిపించలేదు. కానీ వంశీపై వైసిపి తరపున పోటీ చేసి ఓటమిపాలైన యార్లగడ్డ వెంకట్రావు రెండు నెలల క్రితం ఆ పార్టీని వీడి టిడిపిలో చేరడంతో బలాబలాలపై అంచనాలు ప్రారంభమయ్యాయి. టిడిపిలో చేరకముందు నుండీ తాను గన్నవరం వీడేదిలేదని యార్లగడ్డ చెబుతూనే ఉన్నారు. ఇక్కడ ఉంటానని, ఇక్కడే రాజకీయం చేస్తానని చెప్పుకొచ్చారు. వైసిపిలో తనకు సరైన న్యాయం జరగనందున ఆ పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. టిడిపిలో చేరేందుకు ముందుగా ఆయన చంద్రబాబును కలిశారు. చంద్రబాబు ఆదేశిస్తే గన్నవరం నుండైనా, గుడివాడ నుండైనా పోటీ చేస్తానని ప్రకటించారు. దీంతో యార్లగడ్డ గన్నవరం వీడుతారా అని చర్చ జరిగింది. కానీ గన్నవరం నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్ర సాగుతున్న సమయంలో టిడిపి కండువా కప్పుకున్న యార్లగడ్డను అప్పుడే ఇన్చార్జిగా ప్రకటించలేదు. దీంతో ఆ పార్టీ శ్రేణుల్లో అభ్యర్థి ఎవరా అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే ఎట్టకేలకు యార్లగడ్డను పార్టీ ఇన్చార్జిగా లోకేష్ ప్రకటించడంతో ఆయనే గన్నవరం నుండి పోటీచేస్తారనే విషయం స్పష్టమైంది. గన్నవరం సీటు కోసం ఎంతో మంది నేతలు ప్రయత్నించినా చివరికి యార్లగడ్డకు అవకాశం రావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. అంతేగాక ఇక్కడ రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోతాయనే అభిప్రాయంతో ఆ పార్టీ శ్రేణులు ఉన్నాయి. టిడిపి ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సీట్లలో గన్నవరం ఒకటి. ఉమ్మడి కష్ణా జిల్లాలో ఆ పార్టీ బలంగా ఉన్న స్థానాల్లోనూ ఇదే ముందు వరుసలో ఉంది. 2014, 2019 ఎన్నికల్లో టిడిపి తరపున వల్లభనేని వంశీమోహన్ గెలుపొందారు. 2019లో ఫ్యాన్ గాలి ఉధృతంగా వీచిన సమయంలోనూ టిడిపి నుంచి వల్లభనేని వంశీ పోటీ చేసి గెలిస్తే.. ఆయన ప్రత్యర్థిగా వైసిపి నుంచి యార్లగడ్డ వెంకట్రావు పోటీ చేసి కేవలం 280 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. ఈసారి అభ్యర్థులు వారే అయినా పార్టీలు మాత్రం రివర్స్ అయ్యాయి. అంతేకాదు యార్లగడ్డకు తమ బలంతోపాటు వైసిపిలోని వంశీ వ్యతిరేకుల బలం కూడా కలిసొస్తుందనే టిడిపి అంచనా వేస్తోంది. ఇద్దరి నేతల సామాజిక వర్గం ఒకటే కావడంతో హోరాహోరీ పోరు తప్పని పరిస్థితి కనిపిస్తోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తనకు కలిసి వస్తాయని వంశీ భావిస్తున్నారు. జనసేన మద్దతు కారణంగా టిడిపి బలం పెరగడంతోపాటు వంశీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత తనకు కలిసి వస్తుందని యార్లగడ్డ అంటున్నారు. మొత్తానికి వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి కష్ణా జిల్లాలో అందరి చూపూ గన్నవరంపైనే ఉండే అవకాశం ఉంది.

రోడ్ల దుస్థితిపై టిడిపి నిరసనలో యార్లగడ్డ

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ రక్షణనిధి

అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై సమీక్ష

ప్రజాశక్తి - తిరువూరు : అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై నియోజకవర్గ కార్యాలయంలో ఎంఎల్ఎ కొక్కిలిగడ్డ రక్షణ నిధి రెవెన్యూ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. 2003 ముందు అసైన్డ్ భూములకు నిషేధిత జాబితా నుండి తొలగించి ప్రస్తుతం సాగులో వారసత్వం ఉన్న వారికి రిజిస్ట్రేషన్ కల్పించేందుకు ప్రభుత్వ తీసుకున్న బృహత్తర నిర్ణయంపై ఎంఎల్ఎ చర్చించారు. 2,854 మంది పట్టాదారులకు 2,503 ఎకరాలను రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు ఎంఎల్ఎ తెలిపారు. అధికారులు సత్వరం ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు ఎన్.సురేష్‌బాబు, జి.బాలకష్ణారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ మోతియా, ఎఎంసి చైర్మన్ నాగ నర్సిరెడ్డి, జడ్పిటిసిలు వై.రామచంద్రారెడ్డి, బి.లోకేశ్వర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఎం.సీతారామయ్య, కో ఆప్షన్ సభ్యులు ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

బీమా సాయం అందిస్తున్న వైసిపి నాయకులు మైలవరపు కృష్ణ, తదితరులు

యువకుడి కుటుంబానికి బీమా సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇటీవల మృతి చెందిన బోర శ్రీను అనే యువకుడి కుటుం బానికి జగనన్న బీమా ఆర్థిక సహాయాన్ని 45వ డివిజన్ వైసీపీ నాయకులు మైలవరపు కష్ణ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కష్ణ మాట్లాడుతూ జగనన్న బీమా పేద కుటుంబాలకు కష్టకాలంలో అండదండగా నిలుస్తోందని చెప్పారు. బోర శ్రీను కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ముత్తా వాసు, బి. కోటేశ్వరరావు, ముత్యాల రాంబాబు, బోర మల్లేశ్వర రెడ్డి, నల్లం వాసు, కానూరి శివ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాసవీ మార్కెట్ వ్యాపారి కన్నుమూత

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ, వాసవీ మార్కెట్ చాక్లెట్స్, స్వీట్స్ అండ్ బేకరీ హోల్‌సేల్ వ్యాపారస్తులు బండారు ప్రసాద్ (55) మంగళవారం మతి చెందారు. కొంత కాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఇంటికే పరిమితమయ్యారు. ఆయనకు భార్య, పిల్లలు వున్నారు.



కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మైలవరం : కరెంట్ షాక్‌తో వ్యక్తి మతి చెందిన సంఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం పుల్లూరు లో చోటు చేసు కుంది. మతుని బంధు వులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పుల్లూరు గ్రామానికి చెందిన కొనకాల పెద్ద నరసింహారావు (34) మట్టా నాగేశ్వరరావులు తండా వెళ్లే రోడ్డులోని వాగు సమీపంలో ఉన్న బండ్ల చేనులో మోటార్ వేసేందుకు వెళ్లారు. పెద్ద నరసింహారావుమోటార్ స్విచ్ ఆన్ చేయగా కరెంటుషాక్ కొట్టడంతో గిలగిల కొట్టుకుంటు కిందపడి మృతి చెందాడు. నాగేశ్వరరావు కూడా కరెంట్ షాక్ తగిలి కిందపడ్డాడు. సమీపంలోని వారు గమనించి స్విచ్‌బోర్డు ప్లగ్గులను తొలగించారు. పెద్ద నరసింహారావు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని మైలవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మతుడు నరసింహారావుకు మూడేళ్ల క్రితం భార్య మృతిచెందింది. ఇద్దరు కుమార్తెలున్నారు. నాగేశ్వరావుకు మైలవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. పోలీసుల కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి వీరులపాడు : మండల కేంద్రంలో జుజ్జూరు గ్రామాభివృద్ధికి రూ.40 లక్షలతో అభివృద్ధి పనులను ఎంఎల్ఎ మొండితోక జగన్మోహన్‌రావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.20 లక్షలు, గడపగడపకు - మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా సిసి రోడ్ల నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిపారు. జుజ్జురులోని శ్రీ యజ్ఞ దత్తాత్రేయ క్షేత్రంలో కార్తీక శుద్ధ పాడ్యమి సందర్భంగా నిర్వహించిన ఆప్తవాజపేయ, బహస్పతి సవ యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదాలు ఆలయ పండితులు ఎంఎల్ఎకు అందజేశారు. జుజ్జూరులో మౌలిక వసతుల ఏర్పాటుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం దృష్టికి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచి రామావత్ కోటి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కోటేరు శ్రీలక్ష్మి గోపిశెట్టి నరసరావు మూడో వార్డు మెంబర మాజీ జెడ్పిటిసి కోటేరు ముత్తారెడ్డి, జుజ్జూరు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు పూల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

అంగన్వాడీల సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి మైలవరం : ముఖ్యమంత్రి హామీ ప్రకారం అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనం పెంచాలని సుప్రీంకోర్టు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని కోరుతూ డిసెంబర్ 8 నుండి జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని యుసిడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ పర్యవేక్షణ పేరుతో ఫుడ్ కమిషనర్ ఎంఎస్‌కె, ఎంఆర్ఒ, ఎంపిడిఒ తదితర రాజకీయ నాయకులు విజిట్ల పేరుతో అంగన్వాడీలను అవమానిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ఆర్.వివి పుష్పకుమారి, కార్యదర్శి శారద, సెక్టార్ లీడర్స్ విజయలక్ష్మి, మాణిక్యం, రబ్బాని, బాయ్ అమ్మ మైలవరం, ఇబ్రహీంపట్నం, జి కొండూరు మండలాల సిఐటియు కార్యదర్శులు సిహెచ్.సుధాకర్, ఎం.మహేష్, కె.బాలకృష్ణ పాల్గొన్నారు.

మైలవరం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద

నందిగామలో...

జగ్గయ్యపేటలో...

నందిగామ, జగ్గయ్యపేట : అంగన్వాడీ నిరవధిక సమ్మె జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.సుప్రజ పేర్కొన్నారు. నందిగామ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్ సుప్రజ మాట్లాడారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్‌సి ఆపు రద్దు చేయాలని అన్ని యాప్‌లు కలిసి ఒకే యాప్‌గా మార్చాలని డిమాండ్ చేశారు. హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, రాజకీయ జోక్యం అరికట్టాలని కోరారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్స్ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాల పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నందిగామ కార్యదర్య కె.గోపాల్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి కె.సరళ, సెక్టార్ లీడర్స్ వెంకట్రావమ్మ, సుజాత, వనిత, పిచ్చిమ్మ, లక్ష్మీ, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు. జగ్గయ్యపేటలో చిల్లకల్లు ప్రాజెక్ట్ ఆఫీస్ ముందు మంగళవారం అంగన్వాడి వర్కర్లు ధర్నా నిర్వహించారు అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ కి వినతి పత్రం అందజేశారు.

బియ్యం వితరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని బండిపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు అడుసుమల్లి ప్రభాకర్, అడుసుమల్లి కష్ణమూర్తి పట్టణంలో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ అధ్వర్యంలో నడుస్తున్న అన్న క్యాంటీన్‌కు మంగళవారం మూడున్నర క్వింటాళ్ల బియ్యంను శ్రీరాం సాయి ప్రసాద్, అన్న క్యాంటీన్ నిర్వహకులు మైనేని రాధాకష్ణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మహేష్ బాబు, అడుసుమల్లి వెంకట్రావు, కాశినీడి బుజ్జిబాబు, ఇంటూరి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

2, 3 తేదీల్లో ఎస్ఎఫ్ఐ మహాసభ

ప్రజాశక్తి - తిరువూరు : డిసెంబర్ 2, 3 తేదీల్లో జగ్గయ్యపేటలో జరగనున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఎన్‌టిఆర్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సోమేశ్వరరావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. మహాసభల వాల్ పోస్టర్లను తిరువూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రసాదు, పవన్, మోహన్‌కృష్ణ, మాజీ నాయకులు బి.వెంకటేశ్వరరావుతో సోమేశ్వరరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ అర్హులైన విద్యార్థులంద రికీ జగనన్న అమ్మబడి, విద్యా దీవెన, వసతి దీవెన వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులందరికీ ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వ్యాసరచన పోటీలు

జగ్గయ్యపేట : సత్య సాయి బాబా జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన వ్యాసరచన పోటీలలో జగ్గయ్యపేట విజ్ఞాన్ స్కూలుకు చెందిన 10 వతరగతి విద్యార్థిని దోసపాటి సౌహార్ద్ర జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతిని గెలుచుకుంది. ఈ సందర్భంగా మంగళవారం విజయవాడ సీతారామపురంలోని శ్రీ సత్యసాయిబాబా మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ అధికారి సివి.రేణుక బహుమతి అందజేశారు.

క్విజ్ విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - తిరువూరు : ప్రపంచ బాలల హక్కుల వారోత్సవాల ముగింపు సందర్భంగా గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలో విజేతలైన వారికి మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.ఆదిలక్ష్మి ప్రోత్సాహక బహుమతులందజేశారు. ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎం.రాంప్రదీప్ క్విజ్ మాస్టర్‌గా వ్యవహరించారు. ఈ కార్యమంలో ఉపాధ్యాయులు వి.సాయిరాం, ఎస్.వి.బి.రాజేంద్ర ప్రసాద్, డి. సుదర్శన్, ఎస్.రామారావు, ఏ.వెంకటేశ్వర్లు, బి.రాము పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సామినేని ఉదయభాను

మహిళా పక్షపాతి జగన్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతిగా పాలన సాగిస్తున్నారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని మెప్మా కార్యాలయంలో పట్టణ సమైక్య ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉదయభాను పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలను మహిళల ఖాతాలోనే జమ చేయడం జరుగుతుందన్నారు. టిడ్కో గహాలను లబ్ధిదారులకు త్వరలో అందివ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, మెప్మా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్లు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని దుస్స వారి వీధిలోని అంగన్వాడి కేంద్రంలో సీలింగ్ ఫ్యాన్ పలకలు, బలపాలు అందజేశారు. ఆ సంఘ ప్రెసిడెంట్ పెనుమల్లి చంద్రమౌళి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలిపారు. అంగన్వాడీ టీచర్ మెటికల సీతామాలక్ష్మి, ఆయా సామ్రాజ్యంకు వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ముసిని రాజ్యలక్ష్మి, పద్మశాలి సంఘ ప్రతినిధులు అల్లి రవిచంద్ పాల్గొన్నారు.

అమ్మిరెడ్డిగూడెంలో వైసిపి కార్యక్రమం

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలోని అమ్మిరెడ్డిగూడెం గ్రామంలో పల్లెకుపోదాం కార్యక్రమం మంగళవారం సాయంత్రం జరిగింది. స్థానిక ఎంపిడిఒ టివిఎస్ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి పాల్గొని వివిధ సంక్షేమ పథకాల వివరాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఎపికి మళ్ళీ సిఎం జగనే రావాలి ఎందుకు అనే అంశంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జి.శ్రీలక్ష్మి, జడ్పిటిసి కె.శామ్యూల్, సర్పంచ్ బజ్జూరి చంద్రశేఖర్, ఎఎంసి ఉప చైర్మన్ సిహెచ్.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్ ఇఒ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు, ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్‌లను నందిగామ వైఎస్ఆర్ ఫ్రూట్ మార్కెట్, రైతు బజార్ ఇఒ ఎస్.రవికుమార్ మంగళవారం కలిశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సూపర్వైజర్ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్సి లను కలిసిన రైతుబజారు ఎస్టేట్ ఆఫీసర్

27, 28 తేదీల్లో మహాధర్నాను విజయవంతం చేయండి

సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ పిలుపు

ప్రజాశక్తి-విజయవాడ : కార్మిక సంఘాల ఐక్యవేదిక, రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27,28 తేదీల్లో విజయవాడ జింఖానా గ్రౌండ్లో జరిగే '48 గంటల మహా ధర్నా'ను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాణిగారి తోటలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. దీనిలో భాగంగానే విశాఖ ఉక్కును, రైల్వేను ప్రైవేటీకరిస్తోందని పేర్కొన్నారు. ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగ కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా పోరాడాలన్నారు. అంతేకాకుండా ఢిల్లీలో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పోరాటం చేసిన సందర్భంలో వాటిని రద్దు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్రం.... ఆ తర్వాత వాటిని అమలు చేయకుండా బుట్ట దాఖలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కూడా కేంద్రం విధానాలకు వంత పాడుతూ ప్రజలపై అనేక రూపాల్లో భారాలు మోపుతోందని అన్నారు. ఈ సమావేశంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల, అధ్యక్షురాలు పి.జ్యోతి, హవేలాకుమారి, దుర్గా లక్ష్మి, పీ. శ్రీలక్ష్మి, దయామని, ఎస్కే షాహినా బేగం, జోష్నా సుధారాణి పాల్గొన్నారు.

మహా ధర్నాకు సిపిఎం సంపూర్ణ మద్దతు

ఈ నెల 28, 29 తేదీల్లో జరిగే మహా ధర్నాకు సిపిఎం సంపూర్ణ మద్దతు ఇస్తోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తెలిపారు. అజిత్ సింగ్‌నగర్‌లోని పలు ప్రాంతాల్లో స్థానిక ప్రజలను, కార్మికులను బాబూరావుతోపాటు పలువురు సిపిఎం నేతలు రైతు, కార్మిక సంఘాలు తలపెట్టిన మహాధర్నాకు మద్దతు ప్రకటించారు. ధర్నా ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాల మోడీ పాలనలో దేశం అధోగతి పాలైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం విజయవాడ సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు, స్థానిక నాయకులు ఎస్కే.నిజాముద్దీన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాస్

కార్మికులతో మాట్లాడుతున్న బాబూరావు

రాష్ట్రస్థాయి పోటీలకు నందిని ఎంపిక

ప్రజాశక్తి-పెదపారుపూడి: స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఇందిరాగాంధీ స్టేడియం విజయవాడలో జిల్లాస్థాయిలో త్రోబాల్ అండర్-17 బాలికల విభాగ సెలక్షన్లో మంగళవారం ఉమ్మడి కృష్ణాజిల్లా పెదపారుపూడి మండలం దోసపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి చదువుతున్న కె.కోకిల నందిని రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.రమణారావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది విద్యా కమిటీ సభ్యులు విద్యార్థినికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుని డి మేరీ సుమతికి అభినందనలు తెలియజేశారు.

చరిత్రపై విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-గుడివాడ: శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలోని వాచస్పతి ధార్మిక ఆధ్యాత్మిక గ్రంథాలయంలో మంగళవారం 9, 10 తరగతుల విద్యార్థులకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర గురించి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో విజేతలకు వంగివరపు వీర రాఘవాచార్యులు, భవిరి శంకర్నాథ్, చింతలూరి సత్యనారాయణ, పొన్నాడ దామోదర్‌రావు, యలమర్తి కోటేశ్వరరావు, రాజారావులు బహుమతులు అందజేశారు.

మత్స్యకారుల సంక్షేమం పట్టని ప్రభుత్వం : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ

మత్స్యకారుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి మత్స్యకారుల దినోత్సవాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్వహించడం విడ్డూరంగా ఉందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. నాగాయలంకలో ఫిష్ ల్యాండింగ్ పనులు నిలిపివేసి జల క్రీడల కేంద్రాన్ని మటుమాయం చేసిన ఘనత వైసిపి ప్రభుత్వాన్నిదని విమర్శించారు. రాష్ట్రంలో 20 లక్షల మంది మత్స్యకారులు ఉంటే మత్స్యకార భరోసా కేవలం లక్ష మందికి మాత్రమే పరిమితం చేశారన్నారు. జీవో 217 ద్వారా ఫిషర్ మాన్ సొసైటీల ఆధ్వర్యంలో ఉన్న రిజర్వాయర్లకు వేలం వేసి సొసైటీలను నిర్వీర్యం చేశారని మత్స్యకారుల నివసించే తీర ప్రాంత గ్రామాల రహదారులు అధ్వానా స్థితిలో ఉన్నాయని సాగు తాగునీటి సమస్యలతో తల్లడిల్లి పోతుంటే పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.

'విశాఖ మత్స్యకారులను ఆదుకోవాలి'

ప్రజాశక్తి-అవనిగడ్డ

విశాఖపట్నం షిప్పింగ్ హార్బర్‌లో గత రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో బోట్లు తగలబడి ఉపాధి కోల్పోయిన మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం నాగాయలంకలోని మత్స్య భవనం వద్ద విలేకరులతో మాట్లాడుతూ మత్స్యకారుల సంఘాల ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో నవంబర్ 21 ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సభ నిర్వహించాలనుకున్నామని అయితే ఆదివారం రాత్రి షిప్పింగ్ హార్బర్లో అగ్ని ప్రమాదం సంభవించి ఫిషింగ్ బోట్లు తగులబడి మత్స్యకారులు ఇబ్బందులలో ఉన్న నేపథ్యంలో సభను విరమించుకున్నట్లు చెప్పారు. దగ్ధమైన బోట్ల విలువ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 80 శాతం పరిహారాన్ని తక్షణమే విడుదల చేయాలని కోరారు. బోట్లపై వేట చేసే ప్రతి కళాసి కుటుంబానికి ఆరు నెలల పాటు నెలకు రూ.15 వేలు చొప్పున జీవనభృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మత్స్యకారుల నాయకులు కర్రీ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

4న 'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయండి

కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి

సంతకాలు సేకరిస్తున్న మాల్యాద్రి

ప్రజాశక్తి - విజయవాడ : దళిత హక్కులు, సామాజిక న్యాయ సాధనకు డిసెంబర్ 4న జరిగే 'చలో ఢిల్లీ'కి దళితులు వేలాదిగా కదలి రావాలని కోరుతూ మంగళవారం సంతకాల సేకరణ చేపట్టారు. రాష్ట్రపతికి సమర్పించే వినతిపత్రంపై కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యాన మాచవరంలోని యారంవారి వీధిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ హాలు వద్ద సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సంతకాల సేకరణలో యువతీ యువకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి మాట్లాడుతూ దళితుల సమస్యల పరిష్కారానికి రూపొందించిన 24 రకాల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రాష్ట్రపతికి అందించనున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగానికి ముప్పు తలపెట్టిన బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాదానికి వ్యతిరేకంగా, భారత లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ఢిల్లీలో దళిత సోషణ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం), అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యూఎ), ఇతర దళిత సంఘాలు ఈ కార్యక్రమం తలపెట్టాయన్నారు. ఈకార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.నటరాజు, రాష్ట్ర నాయకులు సిహెచ్ శ్రీనివాసరావు, జి అరుణ, జిల్లా నాయకులు జి ప్రసన్నరావు, జి అమతరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్యారడైజ్ ఆర్ట్ ఎగ్జిబిషన్

చిత్రకళా పోటీల్లో విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఆర్ట్ ప్యారడైజ్ ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. డాక్టర్ నడిపల్లి రవికుమార్, రజని చౌదరి దంపతుల ప్రోత్సాహంతో నగరంలోని బాలోత్సవ్ భవన్ మొదటి అంతస్తులో నిర్వహించిన ఈ చిత్రకళా ప్రదర్శనను ఆంధ్రా అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ కార్యదర్శి ఎం.వి.సాయిబాబు ప్రారంభించారు. ఇన్నర్ వీల్ క్లబ్ మిడ్ టౌన్ ప్రెసిడెంట్ హరితా చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్, ఆర్ట్ మేట్, ది స్కూల్ ఆఫ్ ఆర్టిస్ట్స్, చిత్రం ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన ఎగ్జిబిషన్లో 40 మంది విద్యార్థులు 80 పెయింటింగ్స్ వేశారు. అనంతరం 1వ తరగతి నుండి డిగ్రీ వరకు చదివే విద్యార్థులకు 'చిత్రకళా ప్రపూర్ణ' శ్రీ నడిపల్లి సంజీవరావు స్మారక చిత్రలేఖనం పోటీలు మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియంలో జరిగాయి. విజయవాడ, పరిసర ప్రాంతాల నుండి 1200 మందికిపైగా చిన్నారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో యల్లాజోషుల అనురాధ శిష్య బందం ప్రదర్శించిన శాస్త్రీయ నత్యాలు ఆహుతులను అలరించాయి. అనంతరం చిత్రకళకు వన్నె తెచ్చిన డ్రాయింగ్ టీచర్లు ఎం.లక్ష్మణబాబు, గొల్లపూడి, గిరిధర్ నాయని, రాజంపేట, తిరుమలశెట్టి వెంకటేశ్వరరావు, ముప్పవరంలకు చిత్రకళా సంజీవ్ అవార్డులను డాక్టర్ నడిపల్లి రవికుమార్, రజని చౌదరి చేతుల మీదుగా అందించారు. ఎగ్జిబిషన్లో పాల్గొన్న 40 మంది చిత్రకారులకు, చిత్రలేఖనం పోటీల విజేతలకు పతకాలు, జ్ఞాపికలు, ప్రసంశా పత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమానికి అలకనంద రివర్ ఫ్రంట్ ఫౌండర్ చైర్మన్ ఏ.వి.ఆర్.చౌదరి ముఖ్యఅతిథిగా, పెనమలూరు జడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం యలమంచిలి దుర్గా భవాని, మనీషా డెంటల్ క్లినిక్ అధినేత డాక్టర్.కే.లక్ష్మీ సమీర, ఎంబివికె కార్యదర్శి పిన్నమనేని మురళీ కష్ణ, జాషువా సాంస్కృతిక వేదిక ప్రధాన కార్యదర్శి గుండు నారాయణరావు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. చిత్రలేఖనం పోటీలకు గిరిధర్ అరసవల్లి, ఎస్.పి.మల్లిక్, కళాసాగర్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించగా, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ కన్వీనర్ సునీల్ కుమార్ అనుమకొండ, చిత్రం ఆర్ట్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ చిత్రం సుధీర్, కార్యక్రమ నిర్వాహకుడు స్ఫూర్తి శ్రీనివాస్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మహిళా విభాగం కన్వీనర్ సంధ్యారాణి, వర్కింగ్ కమిటీ మెంబెర్స్ మేడా రజని, సౌజన్య, శ్రావణ్ కుమార్, రమేష్ అర్కాల పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు లహరి ఎంపిక

ప్రజాశక్తి-ఘంటసాల: గోగినేనిపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న చినకళ్లేపల్లి గ్రామ నివాసి లోకం లహరి జాతీయ స్థాయిలో జరగబోయే సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించి సాఫ్ట్ బాల్ ఆటను ఆడటానికి ఎంపిక కావడం హర్షణీయమని, గొప్ప గర్వించదగ్గ విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన సభ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణు మాట్లాడుతూ లోకం లహరికి జాతీయస్థాయిలో సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపిక అయ్యే విధంగా ప్రత్యేక శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జి.మారుతిని ప్రత్యేకంగా అభినందించారు. లహరి త్వరలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయస్థాయి సాఫ్ట్బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందని తెలియజేశారు. పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కోనేరు శ్రీనివాసరావు మాట్లాడుతూ లోకం లహరిని మరియు ఫిజికల్ డైరెక్టర్ మారుతిని అభినందనలు తెలిపారు.

'విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలి'

ప్రజాశక్తి-ఉయ్యూరు: నేటి పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్ స్కిల్స్, పోటీతత్వంతో పాటు నాయకత్వ లక్షణాలు అవసరమని డాక్టర్ కార్తికేయ అన్నారు. స్థానిక నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్లో మంగళవారం నిర్వహించిన ఒరేటర్ కాంటెస్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నిరంతరం విద్యలో నిమగ్నమైన విద్యార్థులకు పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించు కునేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగనో ఉపయోగపడతాయన్నారు. పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతో అవసరమని ఈ దిశగా విద్యార్థులకు ఉపయోగపడేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని స్కూల్ ప్రిన్సిపాల్ తోట జ్యోతి వివరించారు. ఫిజిక్స్ లెక్చరర్ శ్రీనివాస్, ఏజీ ఎం సీహెచ్ అనిల్, ఆర్ఎ సుమంత్, ఈ చాంప్స్ కో-ఆర్డినేటర్ మేరి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో విలువలేని వ్యక్తి చంద్రబాబు: ఆకుల

ప్రజాశక్తి - భవానీపురం : దేశ రాజకీయ చరిత్రలో ఏ మాత్రం విలువలు, విశ్వసనీయతలేని వ్యక్తి చంద్రబాబు అని వైసిపి రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో ఘాటుగా విమర్శించారు. మోసం, ధగా, కుట్ర, వెన్నుపోటు, వాడుకుని వదిలేయడం చంద్రబాబు రాజకీయ డిక్షనరీలో ప్రధాన సిద్ధాంతాలని ఆకుల శ్రీనివాస్ విమర్శించారు. అధికారం కోసం ఎంతైనా దిగజారవచ్చు అనేది చంద్రబాబు రాజకీయ సిద్ధాంతమని అన్నారు. చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావడంలో పెద్ద ఆశ్చర్యమేమీ లేదని, రెగ్యులర్ బెయిల్ కోసం అనేక రోగాలు సృష్టించాడని పేర్కొన్నారు. ఇప్పుడు చంద్రబాబుకు ఉన్న రోగాలు, చంద్రబాబు చేసిన అవినీతి ప్రపంచానికి తెలిసిందని ఆకుల శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. ఎల్లో మీడియా మాత్రం చంద్రబాబు స్కిల్ స్కాంలో సిఐడి అధికారులు ఎటువంటి ఆధారాలు చూపలేదని, అందుకే బెయిల్ వచ్చినట్లు డప్పు కొడుతుందని విమర్శించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి సీఎం జగన్‌ను మళ్లీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కార్ రేసర్లపై చర్యలేవి?

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పబ్‌కి వెళ్లి మద్యం తాగి, కార్ రేసింగ్‌కి పాల్పడి నలుగురు ముస్లిం యువకులను చావు అంచుల వరకు తీసుకెళ్లిన మనోహర్ సేతి లాంటి వ్యక్తిపై మాచవరం పోలీసులకు అంత ప్రేమ ఎందుకని, అతనిపై ఇంతవరకూ చర్యలు ఎందుకు తీసుకోలేదని పోలీసుల తీరుపై జనసేన నగర అధ్యక్షుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ మండిపడ్డారు. ఇటీవల కార్ రేసింగ్‌లో నలుగురు ముస్లిం యువకులైన అక్బర్, సమీర్, నఫీజ్ అహ్మద్, అశిష్‌లు తీవ్ర గాయాలపాలై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పరిస్థితిలో మంగళవారం పోతిన వెంకట మహేష్ వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారి పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ కార్ రేసింగ్‌లో నలుగురు యువకులు గాయాలపాలై చికిత్స పొందుతున్నా సంబంధిత వ్యక్తి మనోహర్ సేతిని మాచవరం పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. బాధితులకు న్యాయం చేయాలని, విజయవాడ నగర పోలీస్ కమిషనర్‌కి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

నేడు లక్కీ డిప్ ద్వారా బహుమతులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఎపిఎస్ ఆర్‌టిసి జగ్గయ్యపేట డిపో ఆధ్వర్యంలో పల్లె వెలుగు బస్సుల్లో రూట్ నెంబర్ 1 జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, విజయవాడ. రూట్ నెంబర్ 2 విజయవాడ, వైరా రోడ్లలో లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి మొదటి ముగ్గురు ప్రయాణికులకు లక్కీ డిప్ ద్వారా లాటరీ వేసి బహుమతులు అందజేయనున్నట్లు డిపో మేనేజర్ ఎం.రఘురాం తెలిపారు. ఈ రెండు రూట్లలో ప్రయాణించిన ప్రయాణికులు తమ టిక్కెట్ల వెనక ఫోన్ నెంబర్ రాసి బస్‌లో ఉన్న లక్కి డిఫ్ బాక్స్‌లో వేసిన వాటిలో మూడు టికెట్లను లాటరీ ద్వారా ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి లాటరీ వేసి బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ లక్కీ ట్రిప్ కార్యక్రమం ఈనెల 22న మొదటి బస్సు ఉదయం 5 గంటల నుండి ప్రారంభం అవుతుందని, ప్రతి 15 రోజులకు ఒకసారి లక్కీ డిప్ ఉంటుందన్నారు. వివరాలకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ 7382902661 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

వాగ్దేవి కళాశాలలో బిఎస్‌సి నర్సింగ్ కోర్స్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణలోని ఈ రోజున జగ్గయ్యపేట పరిసర ప్రాంత విద్యార్థినులకు జగ్గయ్యపేటలోనే బిఎస్సి నర్సింగ్ కోర్సును చదువుకోటానికి గొప్ప అవకాశాన్ని వాగ్దేవి నర్సింగ్ కళాశాల ద్వారా 2023 /24 సంవత్సరానికి సువర్ణ అవకాశాన్ని కల్పిస్తున్నామని కళాశాల కరస్పాండెంట్ బుస సరితా సురేష్ వివరించారు. ఎన్నో సంవత్సరాలుగా జగ్గయ్యపేట నియోజకవర్గం నర్సింగ్ కళాశాల లేక అనేక వ్యయ ప్రయాసలకు లక్షలు లక్షలు ఖర్చుచేసి గుంటూరు, విజయవాడ పట్టణాల్లో చదువుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. నియోజకవర్గ విద్యార్థులకు నర్సింగ్ విద్య అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం అందించే ఫీజు రియింబర్స్‌మెంట్‌తో చదువుకునే అవకాశం ఉందన్నారు. ఈ కళాశాలను వ్యవస్థాపకులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్వీ నరసింహారావు, ప్రముఖ విద్యావేత్త కె.సత్యనారాయణ, వాగ్దేవి విద్యాసంస్థల చైర్మన్ గుస్సా సురేష్ సంయుక్తంగా ఏర్పాటు చేసినట్లు కళాశాల కరెస్పాండెంట్ వివరించారు. ఈ విద్యా సంవత్సరానికి బీఎస్సీ నర్సింగ్ అడ్మిషన్లు డాక్టర్ వైఎస్‌ఆర్ హెల్త్ యూనివర్సిటీ వెబ్‌సైట్ ద్వారా ఎంసెట్ నీట్ పరీక్షలకు హాజరైన వారు అడ్మిషన్లు పొందొచ్చని కరస్పాండెంట్ వివరించారు.

యుటిఎఫ్ ఆధ్వర్యాన గ్రూప్-2 పరీక్షలపై అవగాహన

మాట్లాడుతున్న ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్ 2 పరీక్ష రాసే వారు 4 నుండి 5 లక్షల మంది సిద్ధపడుతున్నారని, ఈ పరీక్షను ఒక క్రమ పద్ధతిలో ప్రిపేర్ అయితే గ్రూప్ 2 ఉద్యోగం వచ్చే అవకాశం ఉందని కృష్ణ, గుంటూరు జిల్లాల ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. పట్టణంలోని ఎస్జీఎస్ కళాశాల పిజి బ్లాక్‌లో మంగళవారం జగ్గయ్యపేట యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో గ్రూప్ 2 పరీక్షపై అవగాహన కార్యక్రమం మండల యూటీఎఫ్ అధ్యక్షురాలు జి.పల్లవి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రూప్-2 నోటిఫికేషన్ ఈనెల చివరివారం లేదా డిసెంబర్ మొదటి వారంలో వచ్చే అవకాశం ఉందని, గ్రూప్ 2లో 900 పోస్టులు ఉండే అవకాశం ఉందని, ఇంకా మరో 200 పోస్టులు పెరిగే అవకాశం ఉందన్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు అకాడమిక్ పరీక్షలు, పోటీ పరీక్షలు మధ్య తేడా తెలుసుకొని ప్రిపేర్ అవ్వాలని, గ్రూప్ 2 లో 450 మార్కులు ఉంటాయని తెలిపారు. గ్రూప్-2 లో ముందు ఫిల్మినరీ పరీక్షలు 150 మార్కులు, 150 ప్రశ్నలు ఉంటాయని, దీంట్లో సుమారు 95 మార్కులు వస్తే క్వాలిఫై అయ్యే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను మాట్లాడుతూ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణ్‌రావుతో తనకు 20 సంవత్సరాల అనుబంధం ఉందని, ఆయన వ్యాసాలు పాఠకులకు, అధికారులకు ఉపయోగం అయ్యేలా ఉంటాయన్నారు. అనంతరం గ్రూప్ టుపై లక్ష్మణరావు రాసిన పుస్తకాన్ని ఉదయభాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె.ఎస్ లక్ష్మణరావు తమ యుటిఎఫ్ నుండి రూ.50 వేల విలువ గల గ్రూప్ 2 పుస్తకాలను గ్రేడ్ వన్ గ్రంథాలయానికి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కార్యదర్శి జి ముక్తేశ్వరరావు ఎన్టీఆర్ జిల్లా సహ అధ్యక్షులు ఎం కష్ణయ్య, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు జె సుధానంద్, షేక్ హుస్సేన్, బి రమణయ్య, యుటిఎఫ్ పెనుగంచిప్రోలు మండల అధ్యక్షులు ఎండి జిలాని, ప్రధాన కార్యదర్శి ఎన్ సుబ్రహ్మణ్యస్వామి పాల్గొన్నారు.

పితాని అప్పల స్వామి వీధిలో డివైడర్ తొలగింపు

డివైడర్ తొలగింపు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 51వ డివిజన్ కేబిఎన్ కళాశాల ఎదురు గల పితాని అప్పలస్వామి వీధిలో కొండపై నివసించే వారు తమ ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని స్థానికులు కొందరు స్థానిక కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ దృష్టికి తీసుకెళ్ళిన నేపథ్యంలో వారి సౌకర్యార్థం కొండ దిగువున పితాని అప్పలస్వామి వీధి వద్ద వున్న డివైడర్‌ను తొలగింపు పనులు మంగళవారం చేపట్టారు. ఈ నేపథ్యంలో కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ తొలగింపు పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానికుల విజ్ఞప్తి మేరకు కొండ ప్రాంత ప్రజల రాకపోకలకు ఇబ్బంది ఎదురవుతున్న దష్ట్యా ఆ ప్రదేశంలో స్కూటర్లు, బళ్ళు పెట్టుకొనుటకు అనువుగా వీధి మధ్యలో ఈ ప్రాంత ప్రజలకు పార్కింగ్ అనువుగా ఉండేందుకు డివైడర్ తొలగింపు చేపట్టామన్నారు. కొండపై నుంచి వచ్చే డ్రైనేజీ వ్యవస్థ ఈ డివైడర్ వల్ల తీయడం కష్టంగా ఉండటం వల్ల గ్రిల్స్ ఏర్పాటు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు తెలియజేశారు. కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్‌తో పార్టీ విజయేశ్వర స్వామి స్వామి దేవస్థానం ధర్మకర్త, స్థానిక పోతిన వారి వీధి వైసిపి యువకులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

విస్సన్నపేట : జెవిడి పథకాలకు జాయింట్ ఎకౌంట్ ఉత్తర్వులు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సుందరయ్య భవన్‌లో ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీని 10 మందిసభ్యులతో ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు తెలిపారు. మండల అధ్యక్షులుగా టి.విజయ్ కుమార్, మండల కార్యదర్శిగా వై.కార్తిక్, మండల ఉపాధ్యక్షులుగా ఎం.సునీల్, ఎల్.సత్యం బాబు, మండల సహాయ కార్యదర్సులు గా బి.గోపీ, వీరబాబు మండల కమిటీ సభ్యులుగా యశ్వంత్, శ్యామ్ బాబు, రవి కిరణ్, సతీష్ ఎన్నికయ్యారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వర రావు నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు

విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు తల్లి ఖాతాతో పాటు విద్యార్థికి కూడా ఉమ్మడిగా బ్యాంక్ అకౌంట్ ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని, వెంటనే ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పథకాలు అమలు చేయడంలో చిత్తశుద్ధి లేకుండా కోతలు విధించి నిధులు మిగిల్చుకోవడం సిగ్గుచేటన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - భవానీపురం : కబేళా విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో 11 కె.వి. సితార విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా ఈనెల 22వ తేదీ బుధవారం ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు కబేళా సెంటర్, రోటరీ నగర్, బ్రహ్మయ్య కాలనీ, మిల్క్ కాలనీ, మిథిలా నగర్, సితార సెంటర్ తదితర ప్రదేశాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విజయవాడ టౌన్ బి.వి. సుధాకర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.

డ్రాయింగ్ పోటీల్లో శారద విద్యార్థికి ప్రథమ స్థానం

విద్యార్థి కెల్విన్‌ను అభినందిస్తున్న శారదా విద్యాసంస్థల చైర్మన్ వై.రమేష్‌బాబు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మొగల్‌రాజపురంలోని శారద విద్యా సంస్థల సీనియర్ ఇంటర్ ఎంపిసి విద్యార్థి జి.ఇస్సాక్ కెల్విన్ ఈనెల 14న జరిగిన రాష్ట్రస్థాయి డ్రాయింగ్ పోటీలలో ప్రథమ స్థానం సాధించాడని శారద విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వై.రమేష్‌బాబు తెలిపారు. ప్రతిభ కనపరచిన విద్యార్థిని మొగల్‌రాజపురంలోని కళాశాల ప్రాంగణంలో మంగళవారం ఉదయం అభినందించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విజయవాడ, మినిస్ట్రీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఆర్కిటెక్చర్ డ్రాయింగ్ పోటీల్లో తమ విద్యార్థుల ప్రథమ స్థాణం సాధించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో చదవబోయే ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ విద్యకు ఇటువంటి డ్రాయింగ్ పోటీలు విద్యార్థుల నైపుణ్యతను వెలికితీస్తాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి, కళాశాల అడ్వైజర్ ఈ.ఎస్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల జనరల్ మేనేజర్ జి.వి.రావు అభినందించారు.

జెండా దిమ్మను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ వెలంపల్లి

సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక పశ్చిమ నియోజకవర్గంలో 35,37,40 డివిజన్లలో మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి సచివాలయంలో అమర్చిన పేదలకు చేకూరిన లబ్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించి సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన జెండా దిమ్మను ఆవిష్కరించారు అనంతరం స్థానిక పెద్దలతో ముఖ ముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 35వ డివిజన్ కార్పొరేటర్ బలసాని మన్నెమ్మ, 37వ డివిజన్ కార్పొరేటర్ మండేపూడి చటర్జీ, 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల అంజనేయ రెడ్డి, మనోజ్ కొఠారి, గౌస్ మొహిద్దీన్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌సి

జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలోని డి.వి.ఆర్.కాలనీ 17, 18వ వార్డుల సచివాలయ పరిధిలో "ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే.." కార్యక్రమంలో ఎంఎల్‌సి డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మంగళవారం పాల్గొన్నారు. జగన్ పాలనలో 17, 18వ వార్డుల పరిధిలోనే డి.బి.టి, నాన్ డీ.బీ.టి సంక్షేమ పథకాల ద్వారా రూ.32 కోట్ల రూపాయలను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసామన్నారు. డివిఆర్ కాలనీలో రూ.1.20 కోట్లతో వైయస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేశామన్నారు. 100 పడకల ఆసుపత్రి శంకుస్థాపన కూడా అతి కొద్ది రోజుల్లోనే జరగబోతుందన్నారు. అభివృద్ధి జగన్ పాలనలోనే సాధ్యమవుతుందన్నారు.

దుర్గగుడి హుండీ ఆదాయం రూ.3.34 కోట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గగుడి హుండీ లెక్కింపు కార్యక్రమం మంగళవారం మహామండపం ఆరవ అంతస్తులో నిర్వహించారు. ఈ సందర్భంగా 20 రోజులకు సంబంధిత హుండీల లెక్కించగా నగదు:రూ.3,34,32,887లు, బంగారం: 935 గ్రాములు, వెండి: 7 కేజీల 328 గ్రాములు భక్తులు హుండీ ద్వారా సమర్పించుకున్నారు. ఆన్‌లైన్ ఈ- హుండీ ద్వారా రూ.89,817లు విరాళంగా భక్తులు సమర్పించారు. ఈ హుండీ లెక్కింపులో దుర్గడుడి ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్. రామారావు, దేవాదాయ శాఖ అధికా రులు, ఎస్పీఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీసు సిబ్బంది హుండీ లెక్కింపును పర్యవేక్షించారు.

హుండీల లెక్కింపును పరిశీలిస్తున్న దుర్గగుడి ఇఒ

48 గంటల మహాధర్నాను జయప్రదం చేయండి

ఎపి రైతు సంఘం, సిఐటియు సమావేశంలో నేతలు

ప్రజాశక్తి-గుడివాడ: కేంద్ర బిజెపి ప్రభుత్వ కర్షక కార్మిక సామాన్య ప్రజా వ్యతిరేక విధానాలను విధానాలకు నిరసనగా నవంబర్ 27, 28 తేదీలలో విజయవాడలోని జింఖానా గ్రౌండ్స్ లో 48 గంటలు పాటు జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావులు పిలుపునిచ్చారు. గుడివాడ సుందరయ్య భవనంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ధర్నాలో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని, దేశవ్యాప్తంగా 540 రైతు సంఘాలు 11 కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్తం ఆధ్వర్యంలో విజయవాడలో మహాధర్న జరుగుతుందన్నారు. అన్ని పంటలకు ఎం ఎస్ పి మద్దతు ధర చట్టం చేయాలని, ఎలక్ట్రిసిటీ బిల్లును ఉపసంహరించాలి, కేరళ తరహాలో రైతు రుణ ఉపశమన చట్టం చేయాలని, నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉపాధి హామీ పనులు 200 రోజులకు పెంచాలని, 600 రూపాయలు కూలిఇవ్వాలని అనేక డిమాండ్స్ ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నీలం మురళీకృష్ణారెడ్డి, సొంటి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లి: మంగళవారం గుండాభక్తుల ఆంజనేయులు భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కార్మిక సంఘాల సంయుక్త సమావేశం మలిశెట్టి శివరాం ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కర్షక, కార్మిక సామాన్య ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల

బంటుమిల్లిలో మాట్లాడుతున్న నాయకులు

27, 28 తేదీల్లో విజయవాడలో జింఖానా గ్రౌండ్లో జరిగే రెండు రోజుల మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో బంటుమిల్లి మండలం రైతు సంఘం కార్యదర్శి లంకదాసు అజయ్ ఘోష్, కంఠమనేని మురళీమోహన్, కందుల కొండరావు, కైలా లక్ష్మణరావు, సిఐటియు నాయకులు కాగిత శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, కృత్తివెన్ను మండలం అధ్యక్షులు పట్టపు ఏసుబాబు, శ్రీపతి తాండవ కృష్ణ, గౌరిశెటి రంగారావు, జెన్యావుల కన్నారావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని పల్లెల్లో క్రీడా ప్రగతి వెలుగులోకి రావాలని భావించి రూపొందించిన కార్యక్రమమే ఆడుదాం ఆంధ్రా అని ఎంపీడీవో సత్యకుమార్ అన్నారు. మంగళవారం గన్నవరం బాలురు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో

వివిధ పోటీల్లో క్రీడా జట్ల ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 15 నుండి ఆడుదాం ఆంధ్రా ప్రారంభం కానున్న తరుణంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, షటిల్, క్రికెట్‌కు సంబంధించిన మెళకువల అవగాహన కోసం వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గన్నవరం మండల విద్యా శాఖాధికారులు రవి కుమార్, కమల ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం పూర్తి చేసినట్లు తెలిపారు. గన్నవరం మండల క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు పాల్గొన్నారు.

నేడు మినీ జాబ్ మేళా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కష్ణాజిల్లాలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు బుధవారం మచిలీపట్నంలో ఉన్న ఉపాధి కల్పన కార్యాలయం అవరణలో మినీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి విక్టర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో హ్యూమన్ ఫస్ట్, టీమ్ లీస్, మెడ్ప్లస్ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. పదవ తరగతి, ఐటీఐ, డిప్లొమా ఇన్ మెకానిక్స్, ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన 18 నుండి 35 సంవత్సారాల లోపు నిరుద్యోగులు పూర్తి బయోడేటా, ధ్రువపత్రాలు జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డుతో నేరుగా ఇంటర్వ్యూ కి హాజరుకావాలని సూచించారు.ఎంపికైన అభ్యర్థులకు నెలకు 12 నుండి 25 వేల వరకు వేతనం లభిస్తుందన్నారు. ఆశక్తి గల అభ్యర్థులు www.ncs.gov.in వెబ్‌సైట్‌లో వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు 8142416211 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా స్థానిక సచివాలయం వద్ద సమావేశాన్ని నిర్వహించారు. సంక్షేమ అభివృద్ధి పథకాల బోర్డు ఆవిష్కరించి వాటి గురించి పార్టీ నాయకులు ప్రజలకు వివరించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు పాలేటి చంటి, మండలం వైసిపి మహిళా అధ్యక్షురాలు పడమటి సుజాత, మండల వైసిపి అధ్యక్షులు సాయన రవికుమార్, చిన్నగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు నాగు, ఎంపీటీసీ సభ్యురాలు పెనుమాల పూర్ణ కవిత,గూదే రవి, సాయన ప్రసాద్, కొడాలి సుధాకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

చదరంగంలో కెకెఆర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడివాడ: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జరిగిన చదరంగం పోటీలలో గుడివాడ కేకేఆర్ గౌతమ్ విద్యార్థులు పి యువ, జీ రామ్ చరణ్, సుధాన్ష్, జి దినేష్ వర్మలు ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాల్లో విజయం సాధించినట్లు ప్రిన్సిపల్స్ సత్యారాం, లక్ష్మీప్రసాద్, జ్యోతి, జబ్రీనాలు తెలిపారు. మంగళవారం

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ ద్వితీయ తతీయ స్థానాలు సాధించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను, స్వర్ణలతలను పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పలువురు అభినందించారు.

సిఏ కోర్సుతో ఉన్నత భవిష్యత్తు

ప్రజాశక్తి-గుడివాడ: సిఎ కోర్సు చేయడం ద్వారా విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు పొందవచ్చని ప్రముఖ ఆడిటర్ ఎమ్మార్ ప్రసాద్ సూచించారు. మంగళవారం ఏలూరు రోడ్ లోని ఫాదర్ బియాంకి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇంటర్నేషనల్ వాపు చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సీఏ కోర్సు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అతి తక్కువ ఖర్చుతో సిఏ కోర్సును పూర్తిచేసి ఉపాధి అవకాశాలు ఏ విధంగా పొందాలో తెలిపారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ గూడపాటి జయమ్మను ది ఇంటర్నేషనల్ వరల్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సభ్యులు సత్కరించారు.

రోడ్డు అభివృద్ధికి రూ.3.25 కోట్లు మంజూరు

ప్రజాశక్తి-గన్నవరం: బాపులపాడు మండలం ఎంఎన్‌కె రోడ్డు నుండి రంగన్న గూడెం వయా ఆర్‌ఎ పేట మెయిన్ రోడ్ అభివృద్ధికి రూ.3.25 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ మంగళవారం తెలిపారు. పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్, పి ఎం జి ఎస్ వై థర్డ్ ఫేస్ నుండి నిధులు శాంక్షన్ అయినట్లు చెప్పారు. గత కొంతకాలంగా ఈ రహదారి గోతులు పడి దెబ్బ తినడంతో పలు గ్రామాల ప్రజలు ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నారని, రైతుల అవస్థలు ఎక్కువగా ఉన్నాయని గ్రామంలోకి వెళ్లినప్పుడు తన దష్టికి సమస్య వచ్చిందని ఆయన వివరించారు. త్వరలో టెండర్లు పూర్తిచేసుకుని పనులు చేపడతారని పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

ప్రజాశక్తి-పమిడిముక్కల: రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందని అయినపూరు సర్పంచ్ కలపాల రాంబాబు అన్నారు. మంగళవారం మండలంలోని అయినపూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, హనుమంతపురం సహకార బ్యాంకు అధ్యక్షులు గంగరాజు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని కొల్లగొడుతున్న జగన్ : చిన్నా

ప్రజాశక్తి-గన్నవరం: ఒక్క అవకాశం ఇవ్వండని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని కొల్లగొట్టాడని, ఐదేళ్లలో జగన్ వల్ల రాష్ట్రానికి 11 లక్షల కోట్ల రూపాయల అప్పు పెరిగిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా విమర్శించారు. మంగళవారం గన్నవరంలో ఆయన మాట్లాడుతూ జగన్ మళ్లీ అధికారంలోకి రావడానికి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలన్నారు. చాలాచోట్ల టీడీపీ ఓట్లను తీసివేయడంతో పాటు ఇబ్బడిముబ్బడిగా దొంగ ఓట్లు చేర్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలో రోడ్ల దుస్థితి దారుణంగా ఉందని, దీన్ని చూస్తే రాష్ట్ర అభివృద్ధి తెలుస్తోందన్నారు. జగన్ అవినీతికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున జరుగుతున్న ఉద్యమంలో పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని చెప్పారు.

భూముల స్వాధీనాన్ని విరమించుకోవాలి : సిపిఎం

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు సుబ్రమణ్యం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మచిలీపట్నం నియోజకవర్గం పరిధిలోని భారత్ సాల్ట్ పరిశ్రమకు కేటాయించిన 6505 ఎకరాల భూములను, మంగినపూడి ప్రాంత రైతులు ఉప్పు పండించుకోవడానికి కేటాయించిన 517 ఎకరాలు మొత్తం 7522 ఎకరాల భూములను స్వాధీనపరుచుకునే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బూర సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో సుబ్రమణ్యం మాట్లాడుతూ పోర్ట్ అనుబంధ పరిశ్రమలకు ల్యాండ్ బ్యాంకు నిమిత్తం ఏపీ మారి టైం బోర్డుకు కేటాయించాలని చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సిసిఎల్‌ఎ) నిర్ణయం మూలంగా వేలాది మంది ఉపాధి కోల్పోతారన్నారు. మచిలీపట్నం మండల పరిధిలో పల్లె తుమ్మలపాలెం, కోన, పోలాటితిప్ప, పాతేరు గ్రామ ప్రజలకు ఉపాధి లేని సందర్భంలో ఉప్పు తయారీ, ప్రాసెసింగ్ తదితర పనుల్లో పెద్ద సంఖ్యలో కార్మికులు పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారన్నారు. బందరు పోర్ట్ అనుబంధ పరిశ్రమలకు సంబంధించి ఇతర భూములు సేకరించి కేటాయించాల్సింది పోయి, వేలాదిమంది ఉపాధికి ఎసరు పెట్టే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మచిలీపట్నం మండల కమిటీ సభ్యులు సిహెచ్.జయరావు, ఎండి యూనస్ పాల్గొన్నారు.

పోస్టాఫీస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ (డిపార్ట్మెంట్ ఆఫ్ పోస్ట్స్) ద్వారా నిరుపేదల, ఆడపిల్లల సామాజిక భద్రతకై అమలు చేస్తున్న పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. అతి తక్కువ ప్రీమియంతో పెద్ద మొత్తంలో ఆర్థిక ప్రయోజనంతో జిల్లాలోని వివిధ తపాలా కార్యాలయాలలో ఈ పథకాలు లభ్యమవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయినపుడు బాధితుల కుటుంబాలు రోడ్డున పడకుండా వారిని ఆదుకునేందుకు గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ (జిఎజి) పాలసీని తపాలా శాఖ ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ పథకం కింద ఏడాదికి ఒక్కో వ్యక్తి కేవలం 400 రూపాయల ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, ప్రమాదవశాత్తు మరణించినా లేదా శాశ్వత అంగవైకల్యం కలిగినా 10 లక్షల రూపాయల భీమా కవరేజ్ లభిస్తుందన్నారు. 18 నుండి 65 సంవత్సరాల మధ్య వయసు గలవారు ఈ పథకంలో చేరవచ్చునని కలెక్టర్ వివరించారు. సుకన్య సమృద్ధి యోజన పథకం క్రింద 0-10 సంవత్సరాల్లోపు ఆడపిల్లల పేరున వారి తల్లిదండ్రులు గాని చట్టపరమైన సంరక్షకులు గాని కేవలం రూ.100 నెలవారి డిపాజిట్‌తో ఈ పథకంలో చేరవచ్చునని, ఆడపిల్లకు 21 సంవత్సరాలు నిండిన తరువాత 53,945 రూపాయల ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ సేవలు జిల్లాలోని అన్ని తపాలా కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ పథకాల గురించి ఇతర వివరాలకు ప్రజలు వారి దగ్గరలోని తపాలా కార్యాలయాల్లో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

సూరంపల్లి సర్పంచ్ బాబురావు మృతి

బాబురావు

ప్రజాశక్తి-గన్నవరం

సూరంపల్లి సర్పంచ్ పులపాక బాబూరావు మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గడిచిన ఎన్నికల్లో వైసిపి సర్పంచిగా ఎన్నికయ్యారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం ద్వారా ప్రజల మన్ననలు పొందారు. బాబురావు మృతదేహాన్ని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య సందర్శించి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వంశీమోహన్ ఫోను ద్వా-రా కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబనికి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వెంకయ్య మాట్లాడుతూ రెండు పర్యాయాలు సర్పంచ్‌గా పనిచేసిన బాబూరావు నిరాడంబర జీవితాన్ని గడిపారన్నారు. సూరంపల్లి గ్రామంలో అనేక అభివద్ధి పనులు చేస్తూ గ్రామాన్ని అగ్రగామిగా నిలిపారన్నారు. అనంతరం గ్రామంలో బాబురావు అంతిమయాత్ర జరిగింది. స్థానిక శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనగాని రవి, జడ్పిటిసి ఎలిజిబెత్ రాణి, ఎంపీటీసీ కొండ సీతారామయ్య, వైసిపి నాయకులు కందిమళ్ల శ్రీనివాసరావు, కందిమళ్ల రాఘవరావు, కోటగిరి ప్రసాద్, కురకుల కోటి, బండి వెంకటేశ్వరరావు, పామర్థి మాధవరావు, పులపాక యేసుపాదం పాల్గొన్నారు.

మత్స్యకారుల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యం : కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

వేటకు వెళ్లే మత్స్యకార కుటుంబాలకు లబ్ధికల్పిస్తోందన్నారు. మత్స్యకారులకు మేలు జరిగేలా స్మార్ట్ కార్డులను జారీచేయడంతో పాటు డీజిల్‌పై లీటరుపై రూ.9 సబ్సిడీ అందించి.. ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.3 కోట్ల విలువైన వివిధ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందించామన్నారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో మత్స్యకారులకు మత్స్యసంపదను కల్పించాలనే లక్ష్యంతో 25 లక్షల చేప పిల్లలను త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎ.నాగరాజ, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, డెవలప్‌మెంట్ అధికారులు బి. శ్యామ్ లెనిన్‌బాబు పాల్గొన్నారు.

మాతా, శిశుమరణాల నియంత్రణపై దృష్టిపెట్టండి : కలెక్టర్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : జిల్లాలో మాతా, శిశు మరణాలు సంభవించకుండా కృషిచేయాలని, గత మరణాలను సమగ్రంగా విశ్లేషించి పూర్తిస్థాయిలో మరణాల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేయాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన మాతా, శిశుమరణాలపై సమీక్ష నిర్వహించారు. సెప్టెంబర్, అక్టోబర్‌లో చోటుచేసుకున్న రెండు మాత మరణాలతోపాటు జూలై, ఆగస్టు, సెప్టెంబర్లలో సంభవించిన నాలుగు శిశు మరణాలకు సంబంధించిన నివేదికలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ప్రతి మరణంపైనా సమగ్ర విశ్లేషణతో రూపొందించిన ప్రణాళికలతో వాటిని నివారించేందుకు వీలవుతుందన్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి అవసరమైన అన్ని వైద్య పరీక్షలు చేయించుకునేలా గ్రామ స్థాయిలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు, విధానాల అమలులో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నిమోనియాపై పోస్టర్ ఆవిష్కరణ

నిమోనియాపై రూపొందించిన పోస్టర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, డీసీహెచ్ఎస్ డాక్టర్ బిసికె నాయక్, డీఐవో డాక్టర్ అమత, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఇందుమతి, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రభావతి పాల్గొన్నారు.

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

F.D.I.A. 97/2016 in O.S. 35/1992

Between:

కాదాంబరి సరోజినీ దేవి ...పిటీషనర్

మరియు

గుడ్ల శ్రీ వేంకటేశ్వర్లు @ కంభం శ్రీ వెంకటేశ్వర్లు అండ్ ఇతరులు ...రెస్పాండెంట్స్

టు :

5వ రెస్పాండెంట్ : **సూరి వేణు గోపాలరెడ్డి,** S/o. రత్నారెడ్డి, హిందూ, వయస్సు 57 సం॥లు, కాంట్రాక్టర్, C/o. కాకర్ల జస్వంతరావు, రామనాథం వీధి, కస్తూరిభా రోడ్డు, విజయవాడ - 10, విజయవాడ JCJ కోర్టు పరిధి.

పై పిటీషన్‌లో పిటీషనర్ గారు మీ మీద దాఖలు చేసుకున్న ఫైనల్ డిక్రీ పిటీషన్‌లో మీరు 5వ రెస్పాండెంట్ అయి ఉన్నారు. మీకు శ్రీ కోర్టువారు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారి ఆదేశం ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల ఫైనల్ డిక్రీ పిటీషన్ లాట్లు వేయుటకు **ది. 29-11-2023న** వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ వకీలు గారి ద్వారా గానీ హాజరు అయ్యి పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై పిటీషన్‌లో మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

|| ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీచేయబడినది ||

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్

పిఠాపురం. డో.నెం. 4-2-133, కుచివారి వీధి,
ది.21-11-2023 పిఠాపురం. సెల్: 9848006149

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT NARSIPATNAM

O.S.No. 69 / 2021 O.5.R1$5

Between:
M/s. Crane Betel Nut Powder Works Guntur, Rep. byt its Prop. Grandhi Venkata Satya Laxmi Kantha Rao ... Plaintff

And:
Kanumuri Anjaneya Vara Prasad Raju ... Defendant

To
Defendant:
Kanumuri Anjaneya Vara Prasad Raju S/o. Sitha Rama Ranga Raju, Business, R/o. D.No. 158, Vijayawada Road, Hanuman Junction, Bapulapadu (M), Krishna Dist. A.P.

SUIT SUMMONS

యిందలి ప్రతివాదిపై O.S.No.69/2021 దావా పరిహారము నిమిత్తము శ్రీకోర్టు వారు ఆదేశము ప్రకారము మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపించనను, తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు పంపడమైనది. సదరు విషయంలో మీకు ఎట్టి ఆక్షేపణలుయున్నాను. **తే:30-11-2023ది ఉదయం 10-30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగాని అడ్వకేటు ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేనిచో సదరు విషయమై మీపై పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురు. అని ఈ Suit Summons మూలంగా మీకు తెలియపర్చడమైనది.

Hg Date : 30-11-2023

M.PRABHAKAR
Advocate, Kothaveedhi,
Narsipatnam.
Cell : 8170154585

ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయినది

మద్ది రాహుల్ అను నేను బాపులపాడు మండలం, వీరవల్లి గ్రామం, రామాలయం వీధి డోర్.నెం. 7-114లో స్థిరనివాసిని. నేను ది.07.07.2021వ తేదీన విజయవాడ పాస్ పోర్ట్ కార్యాలయం నుండి నెం.V1951398 గల ఇండియన్ పాస్ పోర్ట్ పొందియున్నది. సదరు పాస్ పోర్ట్ ది.06.07.2031 వరకు పోర్స్ కలదు. సదరు ఒరిజినల్ పాస్ పోర్ట్ మరియు ఇతర డాక్యుమెంట్ల ఒక బ్యాగ్లో పెట్టుకొని ది.20.11.2023వ తేదీన నాకు గల బైక్ మీద నాస్వగ్రామమైన వీరవల్లి గ్రామం నుండి తేలప్రోలు గ్రామములో మా షాపునకు వెళ్ళుచుండగా మార్గమధ్యంలో బ్యాగ్ ఎక్కడో జారిపోయినది. వెంటనే నేను వెనకకు తిరిగి వెళ్ళి నేను వచ్చి మార్గంలో వెతికితనన్నూ, అటుగా వస్తున్న వారిని అడిగినన్నూ, రోడ్డు ఇరువైపుల వెతికినన్నూ నా పాస్ పోర్ట్ దొరికివుండలేదు. సదరు పాస్ పోర్ట్ నాకు ఎంతో అవసరమైయున్నది. అది ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్ లో ఇవ్వగలరు.

ఇట్లు,
మద్ది రాహుల్,
వీరవల్లి, కృష్ణాజిల్లా,

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **చింతల వెంకయ్య** తండ్రి: తిరుపతిరావు అనే తిరుపతయ్య (లేటు), వయస్సు : 27సం॥, నివాసం : డోర్ నెం.2-52/ఎ, జొన్నలగడ్డ గ్రామం, నందిగామ మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు,అగ్రిమెంట్‌లు,కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి

ఎన్.టి.ఆర్.జిల్లా, నందిగామ సబ్-రిజిస్ట్రారు వారి యిలాకా నందిగామ మండలం, జోన్నలగడ్డ గ్రామ పంచాయితీ ఏరియాలోని జోన్నలగడ్డ తాలూకా సర్వే నెం. 60/1 రు దాఖలా య.0.05 సెంట్లు లేక 242 చ॥గ॥ **డాక్యుమెంట్ నెం. 5927/2023** నివేశన స్థలము ఇందులో నిర్మించబడిన ఆర్‌సిసి డాబాకు **హద్దులు : తూర్పు** : సి.సి. రోడ్డు, **దక్షిణము** : నా తాలూకా మిగతా ఆస్థి, **పడమర** : తమ్మిశెట్టి వెంకట స్వామి గారి ఆస్థి, **ఉత్తరం :** సిసి రోడ్డు.

జి. హరేందర్ రెడ్డి

అడ్వకేట్, ఖమ్మం, 9848022542

ప్రకటన

నా క్లయింటు ఏలూరు జిల్లా, చింతలపూడి మండలం, చింతలపూడి గ్రామ కాపురస్తులు లేటు కొడాలి లక్ష్మ య్య గారి కుమారుడు శివనాగేశ్వరరావు గారి సంజా యిషీతో ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా:

నా క్లయింటుకు ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం, నడిమి తిరువూరు రెవిన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబరు 215 లో య.8-70 సెంట్లు మరియు 216/1 లో య.4-05 సెంట్లు వెరసి య.12-75 సెంట్లు మెరక భూమి సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో అనుభ వించుచూ పాసుబుక్ మరియు టైటిల్ డీడ్‌లు రెవెన్యూ వారి వద్ద నుండి పొంది యున్నారు. ది.08-11-2023వ తేదీ ఉదయం నా క్లయింటు తన పాసుబుక్ మరియు టైటిల్ డీడ్ లను తీసుకుని రిజిస్ట్రేషన్ నిమి త్తం చింతలపూడి నుండి తిరువూరు రిజిస్టర్ ఆఫీసుకు వచ్చియుండగా, తిరువూరులో నా క్లయింటు పాసుబుక్ మరియు టైటిల్ డీడ్ పోయినవి. ఎంత వెతికిననూ కన పడలేదు. ఎవరికైనా ఆచూకీ తెలిసినయెడల 9381661788 నెంబర్ కు ఫోన్ చేసి తెలియపర చగలరు.

తిరువూరు
తేది :21-11-2023

ఇట్లు
ఎం.రామమోహనరాజు,
న్యాయవాది, తిరువూరు,
ఎన్టీఆర్ జిల్లా, 521235

నోటీసు

మహారాజశ్రీ గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కృష్ణాజిల్లా

IA No..390/2022 OS No..45/2017

బిట్వీన్..
నాదిండ్ల కృష్ణకుమారి ....పిటీషనర్/ వాది
And
గోళ్ళ సంగీతరావు వగైరాలు
.... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
R7: గోళ్ళ మణి, W/o సంగీతరావు,
D.no.10-15, R/o అంబాపురం (V),
విజయవాడ రూరల్ మండలం, ఎన్టీఆర్ జిల్లా,
R8: గోళ్ళ రాము S/o సంగీతరావు,
D.no.10-15, R/o అంబాపురం (V),
విజయవాడ రూరల్ మండలం, ఎన్టీఆర్ జిల్లా,

పై నంబరు పిటిషన్ లో రెస్పాండెంట్స్ R 7 and R 8 అయిన మీకు అనేక పర్యాయములు నోటీసు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలుపరచుటకు ఉత్తర్వులు ఇచ్చింది. 24-11-2023వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం గం.10.30 ని. లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ తరపు న్యాయవాది గారు ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు మీ తెలుపు కొనగలరు. లేనిచో సదరు పిటిషన్ ను మీ పరోక్షము నందు తీర్మానించబడును.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం..
వాయిదా24/11/2023

ఇట్లు,
శీలం వెంకట సాంబశివరావు,
పిటిషనర్ తరపు న్యాయవాది,గన్నవరం,
Ex.ప్రభుత్వ సహాయ న్యాయవాది,
Cell.9346207791

నోటీసు

మహారాజశ్రీ గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కృష్ణాజిల్లా

IA No..392/2022 OS No..45/2017

బిట్వీన్..
నాదిండ్ల కృష్ణకుమారి ....పిటీషనర్/ వాది
And
గోళ్ళ సంగీతరావు వగైరాలు
.... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
R7: గోళ్ళ మణి, W/o సంగీతరావు,
D.no.10-15, R/o అంబాపురం (V),
విజయవాడ రూరల్ మండలం, ఎన్టీఆర్ జిల్లా,
R8: గోళ్ళ రాము S/o సంగీతరావు,
D.no.10-15, R/o అంబాపురం (V),
విజయవాడ రూరల్ మండలం, ఎన్టీఆర్ జిల్లా,

పై నంబరు పిటిషన్ లో రెస్పాండెంట్స్ R 7 and R 8 అయిన మీకు అనేక పర్యాయములు నోటీసు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలుపరచుటకు ఉత్తర్వులు ఇచ్చింది. 24-11-2023వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం గం.10.30 ని. లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ తరపు న్యాయవాది గారు ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు మీ తెలుపు కొనగలరు. లేనిచో సదరు పిటిషన్ ను మీ పరోక్షము నందు తీర్మానించబడును.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం..
వాయిదా24/11/2023

ఇట్లు,
శీలం వెంకట సాంబశివరావు,
పిటిషనర్ తరపు న్యాయవాది,గన్నవరం,
Ex.ప్రభుత్వ సహాయ న్యాయవాది,
Cell.9346207791.

నోటీసు

మహారాజశ్రీ గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కృష్ణాజిల్లా

IA No..391/2022 OS No..45/2017

బిట్వీన్..
నాదిండ్ల కృష్ణకుమారి ....పిటీషనర్/ వాది
And
గోళ్ళ సంగీతరావు వగైరాలు
.... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
R7: గోళ్ళ మణి, W/o సంగీతరావు,
D.no.10-15, R/o అంబాపురం (V),
విజయవాడ రూరల్ మండలం, ఎన్టీఆర్ జిల్లా,
R8: గోళ్ళ రాము S/o సంగీతరావు,
D.no.10-15, R/o అంబాపురం (V),
విజయవాడ రూరల్ మండలం, ఎన్టీఆర్ జిల్లా,

పై నంబరు పిటిషన్ లో రెస్పాండెంట్స్ R 7 and R 8 అయిన మీకు అనేక పర్యాయములు నోటీసు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలుపరచుటకు ఉత్తర్వులు ఇచ్చింది. 24-11-2023వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం గం.10.30 ని. లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ తరపు న్యాయవాది గారు ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు మీ తెలుపు కొనగలరు. లేనిచో సదరు పిటిషన్ ను మీ పరోక్షము నందు తీర్మానించబడును.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం..
వాయిదా24/11/2023

ఇట్లు,
శీలం వెంకట సాంబశివరావు,
పిటిషనర్ తరపు న్యాయవాది,గన్నవరం,
Ex.ప్రభుత్వ సహాయ న్యాయవాది,
Cell.9346207791.

నోటీసు

మహారాజశ్రీ గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కృష్ణాజిల్లా

IA No..390/2022 OS No..45/2017

బిట్వీన్..
నాదిండ్ల కృష్ణకుమారి ....పిటీషనర్/ వాది
And
గోళ్ళ సంగీతరావు వగైరాలు
.... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
R7: గోళ్ళ మణి, W/o సంగీతరావు,
R/o ముదిరాజుపాలెం, H/o కొండపావులూరు,
గన్నవరం మండలం, కృష్ణ జిల్లా,
R8: గోళ్ళ రాము S/o సంగీతరావు,
R/o ముదిరాజుపాలెం, H/o కొండపావులూరు,
గన్నవరం మండలం, కృష్ణ జిల్లా,

పై నంబరు పిటిషన్ లో రెస్పాండెంట్స్ R7 and R8 అయిన మీకు అనేక పర్యాయములు నోటీసు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలుపరచుటకు ఉత్తర్వులు ఇచ్చింది. 24/11/2023వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం గం.10.30 ని. లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ తరపు న్యాయవాది గారు ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు మీ తెలుపు కొనగలరు. లేనిచో సదరు పిటిషన్ ను మీ పరోక్షము నందు తీర్మానించబడును.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం..
వాయిదా24/11/2023

ఇట్లు,
శీలం వెంకట సాంబశివరావు,
పిటిషనర్ తరపు న్యాయవాది,గన్నవరం,
Ex.ప్రభుత్వ సహాయ న్యాయవాది,
Cell.9346207791.

నోటీసు

మహారాజశ్రీ గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కృష్ణాజిల్లా

IA No..391/2022 OS No..45/2017

బిట్వీన్..
నాదిండ్ల కృష్ణకుమారి ....పిటీషనర్/ వాది
And
గోళ్ళ సంగీతరావు వగైరాలు
.... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
R7: గోళ్ళ మణి, W/o సంగీతరావు,
R/o ముదిరాజుపాలెం, H/o కొండపావులూరు,
గన్నవరం మండలం, కృష్ణ జిల్లా,
R8: గోళ్ళ రాము S/o సంగీతరావు,
R/o ముదిరాజుపాలెం, H/o కొండపావులూరు,
గన్నవరం మండలం, కృష్ణ జిల్లా,

పై నంబరు పిటిషన్ లో రెస్పాండెంట్స్ R7 and R8 అయిన మీకు అనేక పర్యాయములు నోటీసు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలుపరచుటకు ఉత్తర్వులు ఇచ్చింది. 24/11/2023వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం గం.10.30 ని. లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ తరపు న్యాయవాది గారు ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు మీ తెలుపు కొనగలరు. లేనిచో సదరు పిటిషన్ ను మీ పరోక్షము నందు తీర్మానించబడును.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం..
వాయిదా24/11/2023

ఇట్లు,
శీలం వెంకట సాంబశివరావు,
పిటిషనర్ తరపు న్యాయవాది,గన్నవరం,
Ex.ప్రభుత్వ సహాయ న్యాయవాది,
Cell.9346207791.

నోటీసు

మహారాజశ్రీ గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కృష్ణాజిల్లా

IA No..392/2022 OS No..45/2017

బిట్వీన్..
నాదిండ్ల కృష్ణకుమారి ....పిటీషనర్/ వాది
And
గోళ్ళ సంగీతరావు వగైరాలు
.... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
R7: గోళ్ళ మణి, W/o సంగీతరావు,
R/o ముదిరాజుపాలెం, H/o కొండపావులూరు,
గన్నవరం మండలం, కృష్ణ జిల్లా,
R8: గోళ్ళ రాము S/o సంగీతరావు,
R/o ముదిరాజుపాలెం, H/o కొండపావులూరు,
గన్నవరం మండలం, కృష్ణ జిల్లా,

పై నంబరు పిటిషన్ లో రెస్పాండెంట్స్ R7 and R8 అయిన మీకు అనేక పర్యాయములు నోటీసు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలుపరచుటకు ఉత్తర్వులు ఇచ్చింది. 24/11/2023వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం గం.10.30 ని. లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ తరపు న్యాయవాది గారు ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు మీ తెలుపు కొనగలరు. లేనిచో సదరు పిటిషన్ ను మీ పరోక్షము నందు తీర్మానించబడును.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం..
వాయిదా24/11/2023

ఇట్లు,
శీలం వెంకట సాంబశివరావు,
పిటిషనర్ తరపు న్యాయవాది,గన్నవరం,
Ex.ప్రభుత్వ సహాయ న్యాయవాది,
Cell.9346207791.

నోటీసు

మహారాజశ్రీ గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో కృష్ణాజిల్లా,

IA No..4/2022 OS No..219/2008

బిట్వీన్..
చిమట ఏడుకొండలు (డైడ్) అండ్ ఆదర్స్....పిటీషనర్
And
నర్రా వీరయ్య.. వగైరాలు. .... రెస్పాండెంట్స్

To
R4: నర్రా వాణి, W/o వీరయ్య, R/o సొసైటీ పేట, గన్నవరం (v), గన్నవరం మండలం, కృష్ణాజిల్లా,
R5 : నర్రా సూర్య నాగ కుమారి, D/o వీరయ్య R/o సొసైటీ పేట, గన్నవరం (v), గన్నవరం మండలం, కృష్ణాజిల్లా,
R6: నర్రా పద్మ, D/o వీరయ్య, R/o సొసైటీ పేట, గన్నవరం (v), గన్నవరం మండలం, కృష్ణాజిల్లా,
R7: నర్రా ఫణీంద్ర ప్రసాద్ S/o వీరయ్య R/o సొసైటీ పేట, గన్నవరం (v), గన్నవరం మండలం, కృష్ణాజిల్లా,

పై నంబరు పిటిషన్ లో రెస్పాండెంట్స్ R4 and R7 అయిన మీకు అనేక పర్యాయములు నోటీసు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలుపరచుటకు ఉత్తర్వులు ఇచ్చింది. 28/11/2023వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం గం.10.30 ని. లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ తరపు న్యాయవాది గారు ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు మీ తెలుపు కొనగలరు. లేనిచో సదరు పిటిషన్ ను మీ పరోక్షము నందు తీర్మానించబడును.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం..
వాయిదా28/11/2023

ఇట్లు,
శీలం వెంకట సాంబశివరావు,
పిటిషనర్ తరపు న్యాయవాది,గన్నవరం,
Ex.ప్రభుత్వ సహాయ న్యాయవాది,
Cell.9346207791.

నోటీసు

మహారాజశ్రీ గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో కృష్ణాజిల్లా,

IA No..5/2022 OS No..219/2008

బిట్వీన్..
చిమట ఏడుకొండలు (డైడ్) అండ్ ఆదర్స్....పిటీషనర్
And
నర్రా వీరయ్య.. వగైరాలు. .... రెస్పాండెంట్స్

To
R4: నర్రా వాణి, W/o వీరయ్య, R/o సొసైటీ పేట, గన్నవరం (v), గన్నవరం మండలం, కృష్ణాజిల్లా,
R5 : నర్రా సూర్య నాగ కుమారి, D/o వీరయ్య R/o సొసైటీ పేట, గన్నవరం (v), గన్నవరం మండలం, కృష్ణాజిల్లా,
R6: నర్రా పద్మ, D/o వీరయ్య, R/o సొసైటీ పేట, గన్నవరం (v), గన్నవరం మండలం, కృష్ణాజిల్లా,
R7: నర్రా ఫణీంద్ర ప్రసాద్ S/o వీరయ్య R/o సొసైటీ పేట, గన్నవరం (v), గన్నవరం మండలం, కృష్ణాజిల్లా,

పై నంబరు పిటిషన్ లో రెస్పాండెంట్స్ R4 and R7 అయిన మీకు అనేక పర్యాయములు నోటీసు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలుపరచుటకు ఉత్తర్వులు ఇచ్చింది. 28/11/2023వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం గం.10.30 ని. లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, లేదా మీ తరపు న్యాయవాది గారు ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు మీ తెలుపు కొనగలరు. లేనిచో సదరు పిటిషన్ ను మీ పరోక్షము నందు తీర్మానించబడును.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం..
వాయిదా28/11/2023

ఇట్లు,
శీలం వెంకట సాంబశివరావు,
పిటిషనర్ తరపు న్యాయవాది,గన్నవరం,
Ex.ప్రభుత్వ సహాయ న్యాయవాది,
Cell.9346207791.

కలెక్టరేట్ సుందరీకరణ పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కలెక్టరేట్ ఆవరణలో జరుగుతున్న సుందరీకరణ పనులు మరింత వేగవంతం కావాలని,ఇప్పటివరకు 25 శాతం మాత్రమే బ్యూటిఫికేషన్ పనులు జరిగాయని వచ్చేవారం నూటికి నూరు శాతం పూర్తి చేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆయన ఛాంబర్ లో వివిధ శాఖల అధికారులు, ప్రణాళిక ఆర్కిటెక్చర్ బందంతో సమావేశమై కలెక్టరేట్, కలెక్టర్ బంగ్లా, మంగినపూడి బీచ్ ల అభివద్ధిపై విస్తతంగా సమీక్షించారు. తొలుత జిల్లా కలెక్టరేట్, కలెక్టర్ బంగ్లా తో పాటు మంగినపూడి బీచ్ లను సుందరంగా తీర్చిదిద్దేందుకు రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టరేట్లోని ఈవిఎం గోడౌన్లు డిఆర్డిఏ కార్యాలయాల వద్ద స్లోప్ ఎలివేషన్ పనులు మందగించడంపై ఆరా తీశారు. మట్టితో మెరక చేయడానికి ఎంత సమయం పడుతుందని డ్వామా పిడి జీవి సూర్యనారాయణ%ని%ను కలెక్టర్ ప్రశ్నించారు. మరో రెండు వారాల వ్యవధిలో కలెక్టరేట్లో మెరక పనులు పూర్తవుతాయని బదులిచ్చారు. ఈవీఎం గోదామును ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసి మధ్యలో హై మాస్ట్ విద్యుత్ దీపాన్ని సైతం ఏర్పాటు చేయాలన్నారు. ఆ తర్వాత జంగిల్ క్లియరెన్స్, అప్రోచ్ రోడ్ల విషయమై అడిగారు. జంగిల్ క్లియరెన్స్ కాకుండా ఫిల్లింగ్ పనులు సాధ్యం కాదని, ఆలస్యానికి గల కారణాలను మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రయ్యను ప్రశ్నించారు. సుందరీకరణ పనుల్లో గ్రీనరీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కలెక్టరేట్ కు వచ్చే ముఖ్యమైన రహదారి పక్కన చక్కని పూల మొక్కలతో ప్లాంటేషన్ నిర్వహించాలని ప్రతి కార్యాలయానికి రోడ్డు ఇవ్వాలని, ప్రధానమైన రోడ్డుకిరువైపులా ఆర్డీవో కార్యాలయం వరకు ఎటువంటి పార్కింగ్, రోడ్డు పక్కన ఎటువంటి వాహనాలు నిలిపి ఉండరాదన్నారు. ఒకవైపున వాహనాల పార్కింగ్ సూచికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటక కేంద్రంగా మంగినపూడి బీచ్‌ను ఎంతో అభివృద్ధిపరచాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెద్ది రోజా, మచిలీపట్నం ఆర్డిఓ ఎం.వాణి, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జివి సూర్యనారాయణ, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిణి రాధిక, ప్రణాళిక వాస్తు కళా విద్యాలయం, విజయవాడ సహాయ ఆచార్యులు డి శ్రీనివాస్, సిహెచ్ కార్తీక్, జి షణ్ముఖ ప్రియ, ప్రాజెక్ట్ మానిటరింగ్ పిడి కెవి రావు, జిల్లా పర్యాటకశాఖ మేనేజర్ జి.రామ్ లక్ష్మణ్, రహదారులు భవనాలు, పంచాయతీరాజ్ ఈఈలు శ్రీనివాస్, రమణరావు, ఉద్యాన అధికారి మానస తదితర అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

24 గంటల్లో చివరి ఆయకట్టుకూ సాగునీరు

'ప్రజాశక్తి' కథనానికి స్పందించిన అధికారులు

ప్రజాశక్తి:గుడివాడ రూరల్: 'ఎండుతున్న వరి.. ఆందోళనలో రైతులు' శీర్షికన ప్రజాశక్తిలో మంగళవారం ప్రచురితమైన కథనానికి విశేష స్పందన లభించింది. మంగళవారం ఇరిగేషన్ డీఈ, వ్యవసాయ అధికారులు హుటాహుటిన పంట పొలాలను పరిశీలించారు. ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించిన ఇరిగేషన్ డీఈ సూర్యభరత్ కిందస్థాయి సిబ్బందిని మందలించారు. 24 గంటల్లో బ్రాంచి ఛానల్ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందజెయ్యాలన్నారు. పై రిచ్‌లలో కరెంటుమోటార్లు, ఇంజన్‌లు కట్టి, లేళ్లపూడిఛానల్, బంటుమిల్లి రెగ్యులేటర్లు నిలుపుదల చేసి బ్రాంచి ఛానల్ చివరి ఆయుకట్టు వరకు సాగునీరు అందేల చూడాలన్నారు. ఇరిగేషన్ సిబ్బంది కాలువపై తిరుగుతూ నీరు దిగువకు అందించేలా చర్యలు తీసుకున్నారు. ఇరిగేషన్ ఏఈ పవన్, గుమస్తా శ్రీధర్, లస్కర్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలన

ప్రజాశక్తి-కంకిపాడు: కంకిపాడు పట్టణంలో టిడిపి ఆధ్వర్యంలో ఓటర్ వెరిఫికేషన్ ముమ్మరంగా కొనసాగుతుంది. దానిలో భాగంగా మంగళవారం సినిమా హాల్ సెంటర్లో టిడిపి సీనియర్ నేత తుమ్మలపల్లి హరికృష్ణ ఆధ్వర్యంలో ఓటర్ వెరిఫికేషన్‌ను టిడిపి నేతలు ముమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జ్ పులి శ్రీను, బూత్ ఇన్చార్జ్ ఉండి సాంబశివరాజు, సీనియర్ నేత కొండా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐను నియమించరూ..!

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక పోలీస్ స్టేషన్లో నెలరోజుల నుండి ఎస్సై లేకపోవడంతో మండల ప్రజలు సమస్యల పరిష్కారానికి ఇక్కట్లు పడుతున్నారు. గుడ్లవల్లేరు ఎస్సైగా పనిచేస్తున్న ఏసేపు బదిలీపై పెనమలూరు పిఎస్ కు వెళ్లారు. నెల రోజుల నుండి నూతన ఎస్సై నియమించలేదు. ఇటీవల ఉన్న ఒక్క ఏఎస్ఐ ని కూడా బదిలీపై పంపించారు. పోలీస్ స్టేషన్లో ఇద్దరు ఏఎస్ఐలు, 20 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా ప్రస్తుతం గుడివాడ రూరల్ సిఐ ఏసుబాబు పదిమంది సిబ్బందితో స్టేషన్ నిర్వహణ జరుగుతుంది. దీని కారణంగా ప్రజలు తమ ఫిర్యాదులు అందించగా వాడి పరిష్కారానికి జాప్యం జరుగుతుంది. స్టేషన్లో ఉన్న సిబ్బందికి సమస్యలు వివరించగా వారు ఎస్సై లేరు సిఐ వచ్చాక తెలియపరుస్తామని చెప్తున్నారు. ఇప్పటికైనా ఎస్సైను, ఇద్దరు ఎస్సైలను, సిబ్బందిని నియమించాలని మండల ప్రజలు ఉన్నత అధికారులను కోరుతున్నారు.

నేడు కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన

ప్రజాశక్తి కోడూరు: కోడూరులోని 8, 9 వార్డుల మధ్య ఈనెల 22 తేదీ బుధవారం మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందని కోడూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, అవనిగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిశీలకులు కదవకొల్లు నరసింహారావు పాల్గొంటారని తెలిపారు.

'బొప్పరాజు వ్యాఖ్యలు సరికాదు'

ప్రజాశక్తి-చల్లపల్లి: ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఆలస్యం అయితే లంచాలు తీసుకోవడం తప్పుకాదనేలా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు చేసిన వ్యాఖ్యలు సరికాదని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం చల్లపల్లిలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో ఏసీబీ దాడులు ఎక్కువ అయ్యాయని, ఉద్యోగులకు సరైన సమయంలో జీతాలు ఇవ్వకపోవడం వల్లే లంచాలు తీసుకోవాల్సి కోవాల్సి వస్తుందంటూ బొప్పరాజు చేసిన వాఖ్యలు వల్ల రెవెన్యూ శాఖకు మరింత చెడ్డపేరు వచ్చేలా ఉన్నాయని తెలిపారు. బొప్పరాజు వ్యాఖ్యలు ఉద్యోగులను లంచాలు తీసుకోమని ప్రేరేపించేలా ,అవినీతిని సమర్ధించేలా ఉన్నాయని ఆన్నారు. ఉద్యోగుల జీతాలు ఆలస్యం అయితే అసోసియేషన్ పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, లేదంటే న్యాయమైన డిమాండ్ల కొరకు పోరాడాలని సూచించారు.

పాడి రైతుల ఆర్థికాభివృద్ధే లక్ష్యం : చలసాని

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

పాడి రైతు కుటుంబాల ఆర్థికాభివృద్ధే కృష్ణామిల్క్ యూనియన్ లక్ష్యం అని చైర్మన్ చలసాని ఆంజనేయులు పేర్కొన్నారు. ఎస్.ఎన్.పాలెంలో మంగళవారం నిర్వహించిన పాడిరైతు సంక్షేమం మన మతం- అలుపెరుగని సేవ మన అభిమతం అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉదయమే సొసైటీకి చేరుకున్న చైర్మన్ పాలసేకరణ వెన్నశాతం తదితర విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పాడిరైతులతో ముఖాముఖి నిర్వహించారు.దేశంలోనే అత్యధిక పాలసేకరణ ధర చెల్లించడంతో పాటు మేలుజాతి పశువుల కొనుగోలుకు సహకారమందిస్తూ దాణా, పచ్చగడ్డి విత్తనాలు, మందులు సబ్సిడీపై అందిస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పాడిరైతు సంక్షేమం కోసంక్షీరబందు. కళ్యాణమస్తు లాంటి వినూత్న పదకాలను ప్రవేశపెట్టడం పాడిరైతు కుటుంబాలకు అండగా ఉండేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమని పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు. పాలసేకరణ పెంచడం ద్వారా రైతు కుటుంబాల ఆర్థికాభివద్ధితో పాటు మనదైన కషామిల్క్ యూనియన్ అభివద్ధికి సహకరించాలని చలసాని పాడిరైతులకు సూచించారు. అధికంగా పాల ఉత్పత్తి చేసిన పాల ఉత్పత్తిదారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కిలారు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పోటీల్లో త్రివేణి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడివాడ: స్థానిక శాఖ గులాబ్ చంద్ జీవావత్ ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, దేశభక్తి, చిత్రలేఖనం తదితర పోటీలలో త్రివేణి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు వివిధ విభాగాలలో జరిగిన పోటీలలో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ ఎన్.శివశంకర్ తెలిపారు. మంగళవారం స్థానిక త్రివేణి పబ్లిక్ స్కూల్లో విద్యార్థులను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులను అభినందించారు.

అల్పపీడనంతో రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి-పమిడిముక్కల

అల్పపీడన ప్రభావంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని లంకపల్లి మంటాడ తాడంకి గ్రామాలలో రైతులు వరి పంట కోతకు సిద్ధంగా ఉన్నారు. మండలంలో ఎక్కువ శాతం కౌలు రైతులు ఉన్నారు. హనుమంతపురం ఐలపూర్ గ్రామాలలో రైతులు కూలీల పైన ఆధారపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో వర్షం వస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ధాన్యం కొనుగోళ్లలో సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండల పరిధిలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన ధాన్యాన్ని కొనుగోళ్లు చేయాలంటూ రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం ఘంటసాల, వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు తహసీల్దార్ రామానాయక్‌ను కలసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు బండి పరాత్పరరావు, గుత్తికొండ రామారావు మాట్లాడుతూ నవంబర్ 21వ తేదీ వచ్చినప్పటికీ ఇంత వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవటం ఏమిటని ప్రశ్నించారు. వర్షాభావ పరిస్థితులు తలెత్తటంతో చేతికొచ్చిన పంటను మిషనరీల సాయంతో కాపాడుకుంటున్నామని, రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు విషయమై రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదిస్తే ఉన్నతాధికారుల నుంచి తమకు స్పష్టమైన ఆదేశాలు రాలేదని తెలుపుతున్నారని వివరించారు. ధాన్యం కొనుగోలు విషయమై నియమ నిబంధనలను స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. గత సంవత్సరం ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దష్టిలో ఉంచుకుని కొనుగోళ్లను రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆర్బికేలో నిర్ణయించిన తేమ శాతం మేరకే ధాన్యం కొనుగోళ్లు జరిగేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. హమాలీ చార్జీలు, రవాణా ఛార్జీలు రైతులపై అధిక భారం పడుతున్నందున ఈ విషయమై కూడా ప్రభుత్వం స్పష్టతనివ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమూరి రమేష్ అయినపూడి విజయకుమార్, వేమూరి సాయి వెంకటరమణ, వేమూరి శివరామకష్ణయ్య, వేమూరి వెంకటేశ్వరరావు, నాదెళ్ల శేషగిరిరావు. వేములపల్లి వీరశేఖర్, నరసింహారావు. యోహాను, పేర్ని చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏవో మురళీకష్ణ మాట్లాడుతూ ఒకటి, రెండ్రోజుల్లో ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపడతామన్నారు. ధాన్యం కొనుగోలు విషయమై ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలను రైతులకు వివరించారు.

తహసీల్దార్, ఏవోలకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

చంద్ర కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ: చంద్ర కుటుంబానికి ప్రెస్‌క్లబ్ తరపున విరాళాలు సేకరించారు. పలువురు దాతల ద్వారా సేకరించిన రూ.57 వేల విరాళాలను మంగళవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు.

మెప్మా బజారు ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం నగరపాలక సంస్థలో మెప్మా ద్వారా ఆసరా, చేయూత, తోడు, పిఎం స్వానిధి, బ్యాంకు లింకేజీ ద్వారా పొందిన సొమ్ముతో స్వయం సహాయక సంఘ సభ్యులు వారి యొక్క జీవనోపాధులు మెరుగుపరుచుకొనుటకు తయారు చేసుకున్నటువంటి ఉత్పత్తులను అమ్ముకొనుటకు మచిలీపట్నం నగరపాలక సంస్థ- మెప్మా వారి ద్వారా ప్రతినెల రెండో రోజులు మార్కెటింగ్ మరియు డిస్ప్లే చేయుటలో భాగంగా మంగళవారం నగరపాలక సంస్థ ఆవరణ యందు బజారు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ మెప్మా బజారును మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందిన సంఘములు వారి యొక్క సొమ్మును వద్ధి చేసుకుంటానికి ప్రతి ఒక్క సంఘ సభ్యులు జీవనోపాధులు ఏర్పాటు చేసుకోవాలని వారి యొక్క ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకోవాలని ప్రభుత్వం ప్రతిఒక్క సంఘ మహిళలకు అండగా ఉంటుందని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, స్లమ్ సమైక్య ఆర్పీలు కెఐవి బసవేశ్వరరావు సిటి మిషన్ మేనేజర్ కెఐవి బసవేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల ఘర్షణ

ప్రజాశక్తి-ఉయ్యూరు: కేసుల విషయమై న్యాయవాదులు దుర్భాషలాడుకుని ఘర్షణపడి బాహాబాహీకి దిగి ఒకరిపై ఒకరు దాడికి పాల్పడిన సంఘటన మంగళవారం ఉయ్యూరు జూనియర్ సివి ల్ జడ్జికోర్టు హాలు వద్ద జరిగింది. చాలాకాలంగా కోర్టు వద్ద విధులు నిర్వహిస్తున్న ఓ హోంగార్డు ఇద్దరు ముగ్గురు న్యాయవాదులకే కేసులు అప్పగిస్తున్నాడని కొద్దిరోజుల కితం కొందరు లాయర్లు హోంగార్డుపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఆ హోంగార్డును మరోచోటుకి బదిలీ చేసినట్టు సమాచారం. ఈ విషయమై బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మరికొందరు లాయర్ల మధ్య గొడవ జరిగి దాడికి దిగారు. ఈ ఘటనలో తనపై కొందరు లాయర్లు దాడిచేసి గాయపరిచారని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరోపించారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో కెవిఆర్ విద్యార్థుల ప్రతిభ

పతకం సాధించిన విద్యార్థి

ప్రజాశక్తి - నందిగామ : వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో నందిగామ కెవిఆర్ కాలేజీ క్రీడాకారులు ప్రతిభ కనబరి చారు. శ్రీకాకుళం జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెన్త్ సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ 17, 18 తేదీల్లో పోటీలు నిర్వహించారు. కెవిఆర్ కాలేజ్ విద్యార్థి బిట్ర తరుణ్ ఆదిత్య 73 కేజీల విభాగంలో మొత్తం 222 కేజీలు బరువు ఎత్తి సిల్వర్ మెడల్ సాధించాడు. తరుణ్ ఆదిత్యను కాలేజీ యాజమాన్యం యర్రంరెడ్డి బాబూరావు, వాసిరెడ్డి గోపాలకృష్ణమూర్తి, ప్రిన్సిపల్ డాక్టర్ రాయప్ప, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వాసిరెడ్డి, గేమ్స్ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

కెయు బాస్కెట్ బాల్ ఛాంప్ కెబిఎన్

ప్రజాశక్తి - భవానీపురం : కష్ణా విశ్వవిద్యాలయం ఇటీవల నిర్వహించిన అంతర్ కళాశాలల బాస్కెట్ బాల్ (పురుషుల) పోటీల్లో కేబీఎన్ కళాశాల ఉత్తమ ప్రతిభను కనబరిచి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మంగళ వారం తెలిపారు. కేరళ విశ్వవిద్యాలయం నిర్వహించే అంతర్ విశ్వవిద్యాలయ బాస్కెట్‌బాల్ పోటీలకు తమ విద్యార్థులు ఆర్.రఘువంశీ, పి.సందీప్‌కుమార్, ఏ.సందీప్, పి.హరీష్‌లు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన క్రీడా విభాగాధిపతి డి.హేమచంద్రరావును కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, ప్రిన్సిపాల్ నారాయణరావు, వైస్ ప్రిన్సిపల్స్ ఎం. వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్‌లు, పీజీ డైరెక్టర్ ఎస్. వెంకటేష్ తదితరులు అభినందించారు.

బాస్కెట్ బాల్ విజేతలతో కెబిఎన్ కళాశాల యాజమాన్యం

ఎథికల్ హ్యాకింగ్‌పై పట్టు సాధించాలి

మాట్లాడుతున్న రాఘవేంద్ర

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థులు సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్‌పై పట్టు సాధించి నప్పుడు మరిన్ని అవకాశాలను అందు కుంటారని కృష్ణ స్వరాజ్య రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ సెంటర్ సీనియర్ సెక్యూరిటీ ఎనలిస్ట్ పీవీఎన్ రాఘవేంద్ర అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కంప్యూటర్స్ విభాగం ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్‌పై మూడు రోజుల పాటు నిర్వహించిన వర్క్‌షాప్ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రపంచ వ్యాపితంగా కంప్యూటర్స్ రంగం అద్భుతమైన ప్రగతిని సాధిస్తుందన్నారు. అదే క్రమంలో సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్ అంశాల్లోనూ అనేక ఫిర్యాదులు, సమస్యలు పెరిగాయన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ ఉపాధి అవకాశాలున్న అంశాలపై పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పీఎల్ రమేష్, విభాగాధిపతి పీ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బిఐ క్లరికల్ ప్రిలిమ్స్‌కు శిక్షణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : శ్రీ షిరిడీ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి క్లరికల్ ప్రిలిమ్స్‌కు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ట్రస్టు ఫౌండర్ వై.అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణా తరగతులు డిసెంబరు 2వ తేదీ నుండి ప్రారంభమవుతాయని తెలిపారు. శిక్షణా తరగతులు ఇంగ్లీషు, అర్థమాటిక్, రీజనింగ్, జనరల్ నాలెడ్జి సబ్జక్టుల్లో అను భవం కలిగిన అధ్యాపకులచే శిక్షణ ఉంటుందని తెలి పారు. శిక్షణకు సంబంధించి ధరఖాస్తులు శ్రీ షిరిడీ సాయి సేవా ట్రస్టు, 8వ లైను, బాలాజీ నగర్, నగరాలు, గుంటూర్లో సంప్రదించాలని 9704789299కు సంప్రదించాలన్నారు.

విఆర్‌ఎల సమస్యల పరిష్కారానికి కృషి

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

మాట్లాడుతున్న సజ్జల

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలపై రాష్ట్ర కమిటీ సమావేశం మంగళవారం ఎపి రెవెన్యూ జెఎసి చైర్మన్ వి.ఎస్.దివాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు జి.ధైర్యం, ప్రధాన కార్యదర్శి సత్యరాజు అధ్యక్షతన పూజిత కన్వర్షన్ హాల్ విజయవాడలో రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఆయా జిల్లాల నుండి వచ్చిన జిల్లా, అధ్యక్ష కార్యదర్శుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు అందరూ కలిసి కార్యాచరణ చేసి విజ్ఞాపన పత్రం అందరి అనుమతితో సమావేశం నుంచి బయలుదేరి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి క్యాంపు కార్యాలయంలో గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలపై వినతిపత్రం అందించారు. విఆర్‌ఎల కనీస వేతనం రూ.18వేలివ్వాలని, ప్రస్తుత, అన్ని నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కంప్యూటర్ ఆపరేటర్, వాచ్ మెన్ అటెండర్, డ్రైవర్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టులను విఆర్‌ఎల చేత భర్తీ చేయాలని కోరారు. వద్ధాప్యంలో ఉన్న గ్రామ రెవెన్యూ సహాయకుల స్థానంలో వారి వారసులను నామినీలుగా నియమించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరిస్తానని ఖచ్చితమైన హామీ ఇచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక : మంగళవారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ ట్రెజరర్‌గా నంద్యాల జిల్లాకు చెందిన నారాయణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలానికి చెందిన కె.లోవరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అంకయ్య, నెల్లూరు జిల్లా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా హజరత్, నెల్లూరు జిల్లా రాష్ట్ర సహాయ ఉపాధ్యక్షులుగా గంగరాజు, కాకినాడ జిల్లా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నాగేశ్వరరావు పల్నాడు జిల్లా, నూతన రాష్ట్ర కమిటీలో బాధ్యతలు అప్పగించారు. రాష్ట్ర కమిటీ సమావేశానికి వచ్చిన అన్ని జిల్లాల విఆర్‌ఎలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎపి రెవెన్యూ జెఎసి నాయకులు వాస దివాకర్, రాష్ట్ర అధ్యక్షులు జి.ధైర్యం, ప్రధాన కార్యదర్శి కె.సత్య రాజు తదితరులు పాల్గొన్నారు.

బాలల్లో సృజనాత్మకతను పెంపొందించాలి:జెసి

కార్యక్రమానికి హాజరైన జెసి సంపత్ కుమార్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : బాల బాలికల్లో సృజనాత్మకతను పెంపొందించడం ద్వారా, వారి బాల్యాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ అన్నారు. బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా, అను మై బేబీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో చిన్నారులకు వివిధ అంశాల్లో పోటీలను నిర్వహించారు. చదరంగం, వక్తృత్వం, బాలల హక్కులపై నివేదిక రూపొందించడం, క్విజ్, చిత్రలేఖనం, ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, స్కిట్స్ అంశాల్లో పోటీలు నిర్వహించారు. సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జెసి ముఖ్య అతిథిగా విచ్చేశారు. విజేతలలైన చిన్నారులకు బహుమతులను ప్రదానం చేశారు. జెసి మాట్లాడుతూ భవిష్యత్ సమాజం మెరుగ్గా ఉండాలంటే బాలలకు వారి హక్కులను కల్పిస్తూ, మెరుగైన అవకాశాలను కల్పించాలని సూచించారు. ముఖ్యంగా.. ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, విద్యావకాశాలను అందించాలని అన్నారు. అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ గాజుల రమేష్ మాట్లాడుతూ అను మై బేబీ హాస్పిటల్ ద్వారా బాలలకు అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలను అందిస్తున్నామని తెలియజేశారు. చిన్నారుల మనో వికాసానికి, వారిలో సజనాత్మకత, విజ్ఞానాలను పెంపొందించడానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రమేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.శ్రీదేవి, డాక్టర్ దుర్గానాగరాజు, డాక్టర్ కె.వి. రవికుమార్, డాక్టర్ కె. కిరణ్ కుమార్, డాక్టర్ విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల హక్కుల కోసం పోరాడిన డేవిడ్

సంస్మరణ సభలో బాబూరావు, కాశీనాథ్

మాట్లాడుతున్న దోనేపూడి కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : అనారోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా తుది వరకు తన జీవితాన్ని మునిసిపల్ కార్మికోద్యమానికి, సిపిఎంకు ధారపోసిన ధన్యజీవి, పోరాట యోధుడని పలువురు నాయకులు పేర్కొన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నగర కార్యదర్శి మన్నెం డేవిడ్ సంస్మరణ సభ స్థానిక మాకినేని బసవపున్నయ్య భవన్‌లో మంగళవారం జరిగింది. ముందుగా డేవిడ్ చిత్రపటానికి సిఐటియు రాష్ట్ర నాయకులు చిగురుపాటి బాబూరావు, యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, ఇతర నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, సంతాప సూచికగా సభ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నగర అధ్యక్షులు ఎస్.జ్యోతిబాస్ అధ్యక్షత వహించారు. సభనుద్దేశించి బాబూరావు మాట్లాడుతూ అనేక ఆటుపోట్ల ఎదుర్కొంటూనే మునిసిపల్ కార్మికుల హక్కుల కోసం, యూనియన్ బలోపేతానికి, ఎర్రజెండా నీడన చివరి వరకు పోరాడిన డేవిడ్ జీవితం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. శ్రమకు తగిన వేతనం రావాలని రూ.1800 నుంచి ఇతర అలవెన్స్‌తో కలుపుకొని రూ. 21 వేల వరకు మునిసిపల్ కార్మికులకు వేతనాల పెరిగాయంటే ...ఎర్రజెండా...డేవిడ్ లాంటి నాయకులు, కార్యకర్తల కృషి దాగి ఉందని అన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ...నిరంతరం కార్మికుల సమస్యలపై పని చేస్తూనే మునిసిపల్ యూనియన్ బలోపేతానికి డేవిడ్ ఎప్పుడూ ముందుండేవాడని, ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు. సిఐటి యు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్య దర్శి ఎన్.సి.హెచ్. శ్రీనివాస్ మాట్లా డుతూ మునిసిపల్ కార్మికులతో పాటు ఆయా రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికుల సమస్యలపై జరగనున్న సమరశీల పోరాటాలకు కార్మికులు సన్నద్ధమవ్వడమే డేవిడ్‌కు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కార్యదర్శివర్గ సభ్యులు కె.దుర్గారావు, పశ్చిమ సిటీ కమిటీ కార్యదర్శి, సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు, తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు పి కృష్ణ, శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎ కమల, సిఐటియు సెంట్రల్‌సిటీ కమిటీ కార్యదర్శి ఎంవి సుధాకర్, యూనియన్ నాయకులు టి ప్రవీణ్, రాజధాని ప్రాంత మునిసిపల్ యూనియన్ నాయకులు రవి, డేవిడ్ భార్య బుజ్జమ్మ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

హాజరైన కుటుంబీకులు, పలువురు కార్మికులు

పంట పొలాలకు సాగర్ నీరు విడుదల

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: తీవ్ర వర్షాభావం వల్ల ఇబ్బందులు పడుతున్న జగ్గయ్యపేట నియోజకవర్గ రైతులకు ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను తీపి కబురు అందించారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువ జోన్ 2 నుంచి ఒక టీ యంసీ నీటిని మంగళవారం గండ్రాయి, దాములూరు డ్రాప్స్ వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణం ఎస్జీఎస్ కళాశాల ఆడిటోరియంలో ప్రభుత్వ విప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఉదయభాను మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా తెలంగాణకు నీటి విడుదలపై లేఖలు రాయించినట్లు చెప్పారు. రెండు రాష్ట్రాల ఈఎంసీలతో పలుమార్లు మాట్లాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, డిసి మాజీ ఉపాధ్యక్షులు గుంటుపల్లి వాసు, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ మొహిద్దిన్, ఎస్టి విభాగం అధ్యక్షులు బద్దు నాయక్ పాల్గొన్నారు.

మాట్లాడుతునన జి.రవికృష్ణ

నేటి నుండి వైద్యుల జాతీయక్రీడా ఉత్సవాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : జాతీయ వైద్య సంఘం, ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో ఐఎంఎ విజయవాడ నిర్వహణలో విజయవాడ డాక్టర్స్ స్పోర్ట్స్ అకాడమి సహకారంతో జాతీయ స్థాయి వైద్యుల క్రీడా పోటీలను ఈనెల 22వ తేదీ నుండి నిర్వహించనున్నట్లు ఐఎంఎ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.ఫణిధర్ తెలిపారు. నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఫెన్సింగ్, రోయింగ్, బాస్కెట్‌భాల్, టేబుల్ టెన్నిస్, లాన్ టెన్నిస్, కబడ్డీ, చందరంగం, క్యారమ్స్, టెన్నికాయిట్, సైక్లింగ్, వాకథాన్, స్విమ్మింగ్, ఆర్చరీ, షూటింగ్, ఖో ఖో, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ మెడిసిన్‌కు సంబంధించి ఎన్ఆర్ఐ వైద్య కళాశాలలో ఈ నెల 25, 26 తేదీల్లో సదస్సు కూడా జరుగుతుందన్నారు. పోటీలను రాష్ట్ర పర్యాటక, క్రీడా శాఖా మంత్రి ఆర్.కె. రోజా ప్రారంభిస్తారని తెలిపారు.

ఎసిడిటికి ఈనో బైట్స్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : హేలియన్ సంస్థకు చెందిన ప్రముఖ డైజెస్టివ్ బ్రాండ్ ఈనో సరికొత్తగా చూవీ బైట్స్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ ప్రతినిధి ఎం.ఎస్. కుమారన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇపుడు నమిలేందుకు అనువైన యాంటాసిడ్, ఈనో చూవబుల్ బైట్స్‌ను టాంగీ లెమన్, జెస్టీ ఆరెంజ్ రెండు రుచుల్లో తీసుకువచ్చినట్లు తెలి పారు. కొత్త ఈనో చూవబుల్ బైట్స్ అనేది ఆధునిక జీవనశైలి, బయట తినే అలవాట్లకు అనుగుణంగా రూపొందించిన ఒక ఆవిష్కరణ అన్నారు. ఈనో చూవబుల్ బైట్స్ సహజ పదార్థాలను కలిగి ఉంటుందన్నారు. ఖటికా చూర్ణ శక్తిని కలిగి నిమిషంలో పనిచేస్తుందన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.